రానున్న ఎన్నికలలో
కాంగ్రెసుకు విజయం
—2 వ పేజీ

కమ్యూనిస్టులకు
ప్రకాశంగారి హితవు
—3-వ పేజీ

316362

ఆంధ్రపత్రిక.

కాంగ్రెసు పునర్నిర్మాణం:
కొన్ని ముఖ్య సూచనలు
—4-వ పేజీ

భారతజాతీయసేనలో
శివాజీ వంశకుడు
—1-వ పేజీ

The Andhra Patrika, Madras. Regd. No. 1118. Vol 32. SATURDAY. 13th October, 1945. No. 162. వెల ఒకఅణా Founder : K. Nageswara Rao.

పాలస్తీనాలో యూదుల తిరుగుబాటు

పరిషియాలోని మిత్రసేనలు
త్వరలో ఉపసంహారం జరుగునని
బ్రిటిష్ విదేశాంగమంత్రి ప్రకటన

లండన్ అక్టోబరు 11: పర్షియా ప్రధాన నగరమగు టెహరాన్ నుండి బ్రిటిషుసేనలు దాదాపు పూర్తిగా నిష్క్రమించినవనియు సోవియటు బలాలు యిదివరకే టెహరాన్ ను ఖాళీ చేసినట్లు సోవియట్ విదేశాంగ మంత్రి యం. మొలటోవు తనకు తెలియ జేశాడనియు కామన్సుసభలో ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరంగా బ్రిటిష్ విదేశాంగ మంత్రి బెవిన్ చెప్పాడు. మిత్రబలాలు పర్షియానుండి పూర్తిగా రాబోవు మార్చి 2 లోగా ఉపసంహరించాలనీ కొన్ని ముఖ్య ప్రాంతాలను తప్ప తతిమవాటిని డిశంబరు మధ్యకాలంలోగానే ఖాళీచేయవలెననీ విదేశాంగ మంత్రుల సభవారికి తెలియజేసే ఉద్దేశ్యం తనకు ఉన్నట్లు బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్ గారు యిటీవల లండనులో విదేశాంగ మంత్రులసభ జరుగకముందు మొలటోవుగారికి తెలియజేశారు. అండిమిష్కి అను ప్రదేశములోను అక్కడికి దక్షిణంగా నుండే నూనె బావుల ప్రదేశములందు బ్రిటిష్ సేనలును, అజార్ బైజాన్ ప్రాంతమును సోవియటు బలాలు మార్చి 2 వ తేదీ వరకు ఉంచవచ్చుననికూడా నిర్దేశింపబడినది.

ఒడంబడిక షరతుల ప్రకారం సోవియట్లు మార్చి 2 వ తేదీలోగా పర్షియాను ఖాళీచేయ సిద్ధంగా ఉన్నందున ఆ విషయమై విదేశాంగ మంత్రుల సభయందు చర్చించుట అనవసరమని సోవియట్లు ఎంచుచున్నట్లు మొలటోవుగారు ప్రత్యుత్తరంలో తెలిపారు.

పోలెండు సరిహద్దు సమస్య

పోలెండు జర్మనీలమధ్య యిపుడు తాత్కాలికంగా ఉండే సరిహద్దులను శాంతి సభలో విధిగా ఒప్పుకోవాలనే బాధ్యతయేమీ బ్రిటిష్ ప్రభుత్వానికి లేదని పార్లమెంటులో బెవిన్ గారు విశదపరచారు. ప్రస్తుతం పోలెండులో తాత్కాలిక పరిపాలనాధికారం గల ప్రభుత్వం ఎట్టి విధానాలు అవలంబించునో దానిననుసరించి బ్రిటిష్ ప్రభుత్వము సరిహద్దుల తుది నిర్ణయం సమయంలో అనుసరించునని ఆయనగారు ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరంలో చెప్పారు.

పోలెండు ఎన్నికల విషయమై ప్రశ్నకు బదులు తెలుపుతూ అక్కడి పార్టీలు నిరాఘాటంగా వ్యవహరించటానికి తగు సౌకర్యాలు ఉన్నవో లేవో యింకా నిర్ధారణగా వర్తమానం తెలియలేదని అన్నారు.

(రాయటర్.)

పత్రికా రచయితృవృత్తి
అమెరికా కంటె భారతదేశం 50 ఏండ్లు వెనుకబడి యున్నదట
అమెరికను పత్రికా సంపాదకుల నివేదిక

బొంబాయి, అక్టోబరు 11: ఇరవై లక్షల విషయమున తాము వచ్చిన దేశములలో కొన్ని అమెరికా 50 సంవత్సరముల క్రిందనుండిన స్థితిలో నున్నవని ఈ సంవత్సరము ఏప్రిల్ మాసమున ఢిల్లీ వచ్చిన అమెరికను పత్రికా సంపాదకుల రాయబారవర్గమువారు తమ నివేదికలో చెప్పుచున్నారు. వార్తా స్వాతంత్ర్యమునకు సంబంధించిన సమస్యల విషయమై పత్రికా రచయితలతో చర్చించుటకు ప్రపంచ పర్యటన గావించిన వీరు 40 వేల మైళ్ళు తమ నివేదికలో భారతదేశము విషయమై ప్రస్తావించు సందర్భమున పై అభిప్రాయమును వెలిబుచ్చియున్నారు.

ఏప్రిల్ 6 తేదీన తాము సర్ సుల్తాన్ అహమ్మద్, బాజ్ పెయిగారలను దర్శించిరని, అమెరికా పత్రికా సంపాదకులసంఘ కార్యక్రమమును వారు ఉభయులు సిద్ధాంతరీత్యా ఆమోదించినప్పటికి అన్నిదేశములవారు ఈ కార్యక్రమములో చేరని యెడల ఫలితములు చాల అనర్థదాయకముగా నుండునని చెప్పిరని నివేదిక తెలుపుచున్నది.

ఇతరదేశ పత్రికలకంటె భారతదేశ పత్రికలలో యెక్కువ అసత్యవార్తలు ప్రచురింపబడుచున్నవని రాయబారవర్గమువారు శాన్ ఫ్రాన్సిస్కో సభ సందర్భమున పత్రికలు ప్రచురించిన వార్తలు కొన్నిటిని ఉదాహరించుచున్నారు.

'యుద్ధప్రచార కార్యాలయ'ము వారు అ. ప్రె., యు. ప్రె., ఐ. ఎన్. ఎస్., రాయిటరు, మున్నగు ఏజన్సీలు పంపు వార్తలను జాగ్రత్తగా పరిశీలించుచుండిరనే సంగతి మాకు గోచరించినది. అమెరికాలో నల్లవారికి తెల్లవారికి జరుగుచున్న కొట్లాటలు, ఇట్టివే యితర అల్లరుల విషయము భారత పత్రికలు ప్రచురింప గోరుచుండుటచే ఎమెరికను ఏజన్సీలు యిట్టివార్తలను బాహుళ్యంగా భారతదేశమునకు పంపుచున్నందుకు యుద్ధప్రచార కార్యాలయము వారు ఆందోళన చెందియుండిరి. యు. ప్రెస్, అ. ప్రెస్, రాయిటరుకు పోటీ అనర్థదాయకముగా పరిణమించుచుండెనని వారు అభిప్రాయపడిరి' అని వారు చెప్పుచున్నారు.

విదేశాంగ వ్యవహారముల కార్యదర్శి సర్ ఒలాఫ్ కారో గారు సిద్ధాంతరీత్యా తమ అభిప్రాయముతో ఏకీభవించిరనియు, ఐనప్పటికి, అబద్ధములు వదంతులుగాను, సంక్షోభకరమైన వార్తా ప్రచారమునకైనను జీవించు పత్రికలను నిరుపయోగము చేయుటకు పత్రికా రచయితలే స్వయముగా పూనుకొన్న తప్ప దానిని ఆచరణలో నుంచుట కష్టమని వారు చెప్పిరని, అప్పుడు తాత్కాలిక రాజప్రతినిధిగా నుండిన సర్ జాన్ కాల్విల్ గారు కారోగారి అభిప్రాయములతో ఏకీభవించిరని నివేదిక తెలుపుచున్నది. 50 సంవత్సరముల క్రిందట మనదేశములో పత్రికలు చాలా ప్రచురణలకు చాలా తక్కువ ప్రాముఖ్య మునిచ్చి వార్తలకు, రాజకీయ విషయములకు, తిట్లకు మున్నగు వాటికి ఎక్కువ ప్రాముఖ్య మిచ్చుచుండెను. 50 సంవత్సరముల క్రిందట మన దేశము పత్రికా రచయితృత్వము కొన్ని విషయములలో రెండు శతాబ్దముల వెనుక నున్నట్లు, బ్రిటిష్ ఇండియా అమెరికను ప్రజలు ఇచ్చిన సహాయ సహకారములు లకు కృతజ్ఞతలు తెలుపుచున్నారు.

(2 వ పేజీలో)

హైఫానుంచి అదనపు బ్రిటిష్ సేనల రాక
సైనికశిక్షణ శిబిరంమీద సాయుధ యూదుదళాల దాడి
అక్రమప్రవేశం నిర్విరామంగా సాగుతూనే ఉంది

మెరుషకాము, అక్టోబర్ 11: పాలస్తీనాలో యూదుల తిరుగుబాటు అంతకంతకు తీవ్రమగుచున్నది. హైఫా సమీపం యూదుల మకాము ఒకటి ఉన్నది. ఆమకాములోని యూదుల బాలికనొకతె చంపివేయబడెను. ఒక బ్రిటిషు పోలీసు భటుడు కూడా చంపివేయబడెను. ఈ 2 హత్యలు జరిగిన మరునాడు సాయుధులైన యూదులు చాలామంది దండెత్తివచ్చారు. యూదీయపటాలము నొకదానిని తర్బీయతు చేయుటకై సైనిక శిక్షణ శిబిరమొకటి టోవిల్ అనే నగరంలో ఉంది. ఇది యూదులు విశేషంగా నివసించుచున్న పెద్దపట్టణంమీదకే తిరుగుబాటుదారులైన యూదులు దండెత్తి వచ్చారు. వీరు మరఫిరంగులు, తుపాకులు వగైరా ఆయుధములను ఒక సైనిక మోటారు లారీలలోనుండి దొంగిలించి వాటితో ఆయుధులై దండెత్తివచ్చారు.

పాలస్తీనాలోని పోలీసుదళములకున్నూ యీ తిరుగుబాటు జార్లకున్నూ నిన్న పోరాటం జరిగింది. ఈ పోరాటంలో ఇద్దరు మరణించిరి.

హైఫానుండి కొత్త బ్రిటిష్ సైనికులు అనేకవేలమంది గతరాత్రి "జెప్పర్డు" అనే నావమీదవచ్చి ఇచట దిగిరి.

అరబ్బీయులైన 4 గురు పోలీసులను పట్టుకొనికొట్టి నేలపైన యీడ్చిరి. ఒక యూదీయ పోలీసువానిని పట్టుకొని బంధించారు. చాలాచోట్ల టెలిఫోను తీగలను తెంపివేశారు.

అధికారుల నిబంధనలకు వ్యతిరేకంగా పాలస్తీనులో ప్రవేశించుటకై అక్రమంగా వలసవచ్చిన యూదులను ఒక మకాములో అధికారులు నిర్బంధించియుంచారు. కాని తిరుగుబాటుదార్లువచ్చి ఆ నిర్బంధితులున్న చోట ఆవరణతీగెలను కోసివేయగా నిర్బంధితులైన యూదులు 200 మంది తప్పించుకొని పారిపోయినారు 11 మందికి నోటిలో గుడ్డలుకుక్కి బంధించారు ఒక క్రయిస్తవ స్త్రీని ఊపిరాడకుండా చేయుటవల్ల మరణించినది.

తప్పించుకొని పారిపోయిన నిర్బంధిత యూదులు కార్మెలు పర్వతంపై పుకుపోయినారు. పాదల చాటున పొంచియుండి తిరుగుబాటుదారులు తుపాకులు కాల్చగా, ఒక అరబ్బీ పోలీసుకున్నూ ఒక యూదీయ సైనికునకున్నూ గాయములైనవి. వారి పొంచియుండిన ప్రాంతంలో తిరుగుబాటుదారుల తాలూకు 9 లారీలను పోలీసువారు పట్టుకొన్నారు.

కార్మెలుపర్వతంపై పుకు పారిపోయిన యూదులలో 60 మంది తిరిగి పట్టుకోబడిరి. మరొక 9 మందికూడా అరెస్టుచేయబడిరి మిగిలినవారు కొండలలోకిపోయి దాగుకొన్నారు. అరెస్టుచేసిన 9 మందినిపోలీసువారు పోల్చి చూచుకొనుచుండగా తిరుగుబాటుదార్లు దండెత్తివచ్చి ఆ మందినివిడిచిపెట్టవలసినదిగా బెదరించారు. కాని పోలీసువారు తమ తుపాకులను ఉపయోగపరచకుండానే విద్రోహకారులను తరిమివేశారు.

అక్రమంగా పాలస్తీనలోనికి యూదులు ప్రవేశిస్తూనే యున్నారు. సిరియా సరిహద్దులను దొంగచాటుగా దాటి పాలస్తీనలోనికి ప్రవేశిస్తున్నారు. ఆ సరిహద్దులవద్ద సిరియను పహారా సైనికులు అటువంటి యూదులను 4 గురిని అరెస్టు చేశారు. ఈ 4 గురు యూదులున్నూ యూదీయసంఘమునకు చెందిన పెద్ద పెద్ద ప్రముఖులై యున్నారు.

పాలస్తీనా వ్యవహారముల విషయమై బ్రిటిషు ప్రభుత్వము ఏ వ్యవహార ధోరణిని అవలంబింపదలంచి యున్నదో త్వరగా ప్రకటింపవలెనని లండనులోని డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక వ్రాసింది. ఏదో ఒక విశదమైన వ్యవహార పరిష్కారం కావలెనని పరిస్థితులు ముదరనీయరాదు.

పాలస్తీనా మందిరముల వ్యవహారముల విషయమై ... చేసే పరిస్థితుల మహమ్మదీయ రాజ్యా...

2 వ పేజీ చూడుడు

చైనా పునర్నిర్మాణ కార్యక్రమం
చాంకైషేక్ ప్రకటన

చుంకింగ్, అక్టోబరు 10: చైనాలో అవలంబించవలసిన కొత్త పునర్నిర్మాణ కార్యక్రమం రష్యాలో పంచవర్ష ప్రణాళికలు అమలు జరిగినట్లు జరగాలని జనరలిస్సిమో చాంకైషేక్, చైనా ద్వివత్సరోత్సవాల సందర్భంలో చైనా భవిష్య ద్రాజకీయ హోదాను గురించి రేడియోలో ప్రసంగిస్తూ అన్నాడు.

తాము చైనాలో అవలంబించదలచిన కార్యక్రమం లక్ష్యం ప్రజలజీవన ప్రమాణాన్ని వృద్ధిచేయడం శాస్త్రపరిశోధనలను స్వపరిపాలననూ విస్తృతంచేయడమే అని ఆయన అన్నాడు.

ఓడల నిర్మాణం, ఉక్కు ఉత్పత్తి మొదలైన భారీపరిశ్రమల విషయంలో తప్ప మిగతా సందర్భాలలో మొనాపలీలను రద్దుచేసేస్తారు. విదేశీ పెట్టుబడులను అంగీకరిస్తారు. రాకపోకల సౌకర్యాలను అధికంచేస్తారు. 12 వేల మైళ్ళ పైచిలుకు రైలుమార్గాలు వేయాలని పథకం వేశారు. మంచూరియా, ఫార్మోజాలను మినహాయించి ఒక్క చైనాలోనే 5 లక్షలమంది టెక్నీషియన్లు కావాలట.

సర్ సుల్తాన్ అహ్మద్ కొత్త పదవి
(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, అక్టోబరు 11: సర్ సుల్తాన్ అహమ్మదుగారు ఈ అక్టోబరు నెల 31 తేదీని ఇండియా ప్రభుత్వ కార్యవర్గ సభ్యత్వపదవినుండి విరమించి నరేంద్రమండలియొక్క అధ్యక్షునకు (చాన్సెలరుకు) సలహాదారుగా కొత్త పదవిని స్వీకరిస్తారు. వారి కార్యాలయం ఢిల్లీలోనే ఉంటుంది-లేదా సిమ్లాలో ఉంటుంది-ఆనాటికి చీఫ్ ప్రెస్ అడ్వయిజరు కార్యాలయము మూసివేయబడును. ప్రస్తుతం ఆ పదవిలోఉన్న సర్. యస్. ఉపాధ్యాయ గారు తిరిగి అసోసియేటెడ్ ప్రెస్ లోని తమ ప్రాత ఉద్యోగపదవిలోనికి వెళ్లెదరు.

కాంగ్రెస్ ఎన్నికల కేంద్రసంఘం
రాష్ట్రపతి కార్యదర్శి ప్రకటన

కలకత్తా, అక్టోబరు 11: ఎన్నికలసందర్భంలో కాంగ్రెసు ఏర్పరచిన కేంద్ర సంఘం విషయమై పత్రికలలో వెలువడిన కొన్ని అనుమానాలను పురస్కరించుకొని రాష్ట్రపతి ఆజాద్ కార్యదర్శి జనాబ్ అజ్మల్ ఖాన్ ఈదిగువ ప్రకటన చేశాడు: ఈ సంఘానికి అధ్యక్షుడు మౌలానా అబుల్ కలాం అజాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్ కన్వీనర్. బొంబాయి కాంగ్రెస్ భవనంలోనే ఈ సంఘకార్యాలయం ఉంది. ఉత్తరప్రత్యుత్తరాలు కన్వీనర్ తోనే జరపాలి.

కాంగ్రెసు కార్యవర్గ సభ
వచ్చేమాసం, కలకత్తాలో

కలకత్తా, అక్టోబర్ 11: నవంబర్ మాసారంభంలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం కలకత్తాలో జరుగునని తెలియుచున్నది. గాంధీ మహాత్ముడు అప్పుడు ఆసమావేశానికి హాజరగును.

ఎన్నికల సందర్భంలో కాంగ్రెసు ప్రకటించవలసిన ప్రతిజ్ఞాపత్రమును కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు తయారుచేయును. ఆముసాయిదాను వర్కింగ్ కమిటీ కలకత్తాలో సమావేశమైనప్పుడు చర్చించవచ్చును.

మదరాసు - ఒరిస్సా సరిహద్దులు
సర్ బి. యన్. రావుగారి విచారణ

మదరాసు, అక్టోబర్ 12: సర్ బి. ఎన్. రావుగారు నేడు మదరాసు-ఒరిస్సా సరిహద్దు విచారణ కొనసాగించినపుడు సుంగుడు లింగరాజ పాణిగ్రాహిగారు, మరికొంతసేపు తమ వాదమును బలపరచుచు ప్రసంగించిన పిమ్మట, మదరాసు తరఫున రామయ్యరుగారు బదులు చెప్పిరి.

పాణిగ్రాహిగారు ఆటుక్రితం వాదనలో విశాఖపట్నం గజిటీరులో టర్నరు గారు సూచించిన హిలుమాడుగోలు-జయపురం సంస్థానముల సరిహద్దుగీతే తమకాధారమనిరి. మచేరునది మల్కనగిరిలో చేరిన నైలే రొలంనబడినవి. పద్వితాలూకాలో పోలీసుస్టేషను మ్యాపులు 1933 లో తయారుచేయబడిన వాటియందు నదికి తూర్పుభాగం గ్రామాలు కూడ పడమర నైపు స్టేషను పరిపాలన క్రిందనున్నట్లు సూచింపబడెను. సర్ రావు - నేరాలు పట్టుటకు సంబంధించినంతవరకేఆమ్యాపులు పనికివచ్చును. వీరు నిరూపించవలసింది జయపూరు ఇంపార్టిబులు ఎస్టేటు సరిహద్దు, 1932 సర్వేయరు జనరలు మ్యాపులోనున్నది సరికాదని అట్లనుటకు ఏమైన ఆధారములు గలవా?

లిం. పా:—సర్వేయరు జనరలు స్థానిక మదరాసు ఉద్యోగుల సహాయంతో ఆ మ్యాపులు తయారుచేసిరి. వారికి తాలూకా సరిహద్దులే ప్రధానం. తాలూకా సరిహద్దులే జమీందారీ సరిహద్దులుగ నెంచిరి. అది సరికానేరదు.

సర్ రావు:—అయితే మీరు 1932 మ్యాపులు సరికావు. 1082 సెటిల్మెంటు నిర్ణయమె సరియైనదంటారా? పైగా అవ్వర్సు పాకిపడువల్ల భుక్తమయిన స్థలం కాలక్షేపం నియమం ప్రకారం కూడ ప్రాతహక్కుదారులకు పోయి, క్రొత్తవారికి సంక్రమించును కదా"

లిం. పా:—ఇంపార్టిబులు ఎస్టేటు అనుటచే, అట్టిదోషం పట్టదు. ఇతరులు ఒకభాగం కొనుక్కున్నాగూడ, టైటిలు హక్కు పోయినా, టెరిటరీ హక్కు పోదు.

ప్రసంగవశమున లి. పాణిగ్రాహిగారు, యిది న్యాయస్థాన విచారణకాదు, గవర్నరుజనరలుగారు యీరీతిగా ఎస్టేటు సరిహద్దులను నిర్ణయించరాదనిరి. సర్ రావుగారు, యీ విచారణ యిందుమించు న్యాయవిచారణేననియు, అన్ని విషయాలు విచారించి నిర్ణయించుటకు గవర్నరుజనరలుగారికి హక్కుండబట్టే యీ విచారణ జరుపుచున్నారనియు చెప్పిరి.

జలపాతమున్నచోట నదీతీరానే గల డుదూమా గ్రామం కొంతకం జేరియుండా లోనుండదనియు, అది మల్కనగిరి (జయపురం)లో భాగమేననియు చెప్పి, తమకు జయపురం సంస్థానంవారిచ్చిన గ్రామాల జాబితాలు దాఖలుచేసిరి. ఆ గ్రామంలో రెండే గుడిసెలు గలవనిరి.

సర్ రావు:—కాని గ్రామంయొక్క సరిహద్దు అందు నిరూపింపబడలేదు. నదీ గర్భం సరిహద్దు కాదనుటకు నిరూపించగల ఆధారము లేమయిన గలవా?

లిం. పా:—డుదూమానది ఎవరు గట్టున, తూర్పునగలదని, గ్రామాల జాబితాయు, గంటీరు మ్యాపు రుజువు చేయుచున్నవి. నదికి మార్గం జయపురం వైపు నుండేగాని, మాడుగోలువైపునుండి లేనే లేదు.

సర్ రావు:—గ్రామవాసులకు రైపేరియను (నదీనీటిపై) హక్కులు గలవని రుజువుచేయగలరా? అట్టి అవకాశం లేదని పాణిగ్రాహిగారంగీకరించిరి.

సుజనకోట ముఠాలో కొన్ని గ్రామాలను జిల్లా కలక్టరులు నిరంకుశంగా (ఆర్బిట్రరీ) చెప్పివేసి శిస్తులు కట్టించిరని పాణిగ్రాహిగారనగా, ప్రభుత్వోద్యోగి సరియైన కారణములుండి అప్పుట్లు చేసియుండును. అతనిచర్య "ఆర్బిట్రరీ" అనుటకు వీలులేదని సర్ రావుగారు ఆక్షేపించిరి.

ఢిల్లీ అసెంబ్లీకి సరిహద్దు గాంధీ కొడుకు అభ్యర్థి

పెషావరు, అక్టోబరు 11: సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫూర్ఖానుగారి కుమారుడు అబ్దుల్ వాలీఖానుగారు ఢిల్లీ అసెంబ్లీకి కాంగ్రెసు అభ్యర్థిగా ఎన్నుకోబడుటకు తమ దరఖాస్తు పంపించారు.

జావాలో జాతీయసేనల విజయం
బటేవియా మినహా దేశంయావత్తు సొకర్నోదళాల వశమైనది
మిత్రరాజ్యాల విపుల సమర సన్నాహాలు

లండను, అక్టోబరు 11: బటేవియా మినహాగా జావా అంతా, డా॥ సోకార్నో నాయకత్వాన ఇండొనీషియా జాతీయవాదుల వశంగతమైంది. బటేవియాలో తప్ప మిగిలిన అన్నిచోట్లా డచ్ పరిపాలనపై తిరుగుబాట్లు జరిగే సూచనలున్నాయని నేటిరాత్రి ఒక అధికార వార్త వచ్చినది.

తిరుగుబాటు జరిగితే ఎదుర్కొంటానికిగాను మిత్రరాజ్యాలు సంసిద్ధపడుతున్నాయి.

జావాకు అదనపు సైనికులను తీసుకొని వెళ్లడానికై "ప్రిన్సెస్ బియాట్రిస్"ను మలయాలోని స్వెటెన్ హామ్ రేవుకు పంపించారు.

ఈస్టుఇండీసు సుప్రీం కమాండరు జావా జాతీయోద్యమంగూర్చి తన ప్రభుత్వానికి వార్తలు పంపడానికై జావా వచ్చాడనీ, త్వరలో అనేక ముఖ్యసంఘటనలు జరుగవచ్చుననీ సిమ్లానుంచి ఒక వార్త వచ్చింది. నెదర్లాండ్స్ ఈస్టు ఇండీసు యొక్క లెఫ్టినెంట్ గవర్నరు వాన్ మూక్ సింగపూరులో గతరాత్రి ఎడ్మిరల్ లూయీ మౌంట్ బాటెన్ తో సంభాషించాడని దీనికి ముందు ఒకవార్త వచ్చింది.

ఇండొనీషియన్లకు, జపానువారికి మధ్య వారికి తిరిగి కొట్లాటలు జరిగినై. మధ్య జావాలో పెకలాంగన్ వద్ద జపానువారితో జరిగిన కొట్లాటలో 30 మంది ఇండొనీషియన్లు మరణించారు. 32 మంది గాయపడ్డారు. జపానువారి తరఫున గాయపడ్డవారు కాని మరణించినవారు కాని లేరు. నెంబరు 17 మంది అని జాతీయవాదుల చేతులలో ఉన్న యింకొక...

2 వ పేజీ చూడుడు

ఆటంబాంబు కంట్రోలు సమస్య

లండన్, అక్టోబరు 11: ఆటంబాంబుకు అంతర్జాతీయ కంట్రోలును ఏర్పాటు చేయడంగూర్చి విదేశాంగమంత్రుల సభలో ప్రస్తావన రేమీ జరుగలేదని బ్రిటిష విదేశాంగమంత్రి బెవిన్ పార్లమెంటులో చెప్పాడు.

భారత జాతీయ సేనలో శివాజీ వంశకుడు

పూనా, అక్టోబరు 11 సుభాస్ చంద్రబోసు యొక్క స్వతంత్ర భారతసేనలో నాయకత్వము వహించాడనే నేరానికై కల్నల్ జగన్నాథరావ్ కృష్ణరావ్ భోంస్లేను ఎరెస్టుచేశారని ఇటీవల పత్రికలలో ప్రకటింపబడినది. ఇతనిది సుప్రసిద్ధమైన మహారాష్ట్ర కుటుంబము; శివాజీ జన్మించిన చరిత్రాత్మక భోంస్లే వంశములోనే ఈతని పుట్టుక.

కల్నల్ భోంస్లే, 7500 మంది ఆఫీసర్లను తగిన శిక్షణ ఇచ్చి స్వతంత్రభారతసేనకై తయారుచేశాడనీ బోసు సంస్థలో కీలకస్థానాన్ని ఆక్రమించాడనీ వార్తలు. స్వతంత్రభారతసేనలో చేరకముందు, ఇతడు బ్రిటిషు ఇండియన్ ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్ గా పనిచేస్తూ ఉండేవాడు.

కొంకణ్ లోఉన్న సవంత్ వాడి అనే మహారాష్ట్ర సంస్థానాధిపతి ఇతనికి జన్మించాడు. భార్యపిల్లలు ఇతనికి ఒక కుమారుడు ... భార్య ... ఇప్పుడు ... లో ఉంటోంది.

కంబోడియాలో ఫ్రెంచి సేనలు దిగుచున్నవి

సైగాన్, అక్టోబరు 10: జపాను విమానాలమీద ఎక్కి ఫ్రెంచిసేనలు బుధవారం నుండియు కంబోడియాలో దిగుటకు అరంభించినవి.

ఆనాము ప్రజలు చేయుచున్న దౌర్జన్యములకు తాళలేక కాంబోడియా గవర్నమెంటువారు ఫ్రెంచివారి సహాయమును కోరుటవల్ల ఫ్రెంచిసేనలు విమానాలమీద నుండి అచట దిగుచున్నవి. ఇప్పుడు ఫ్రెంచి సేనలు దిగుచున్నచోటు సైగానుకు పశ్చిమరగా 100 మైళ్లలో ఉన్నది. కంబోడియన్లు ఫ్రెంచి అధికారం కోరేవారుకారు, కాని ఆనాము ప్రజల ఉద్యమానికి ప్రతికూలురు.

నవరాన్యా సంస్థానాధిపతి సిఫారుసు తీసుకొని 14 వ ఏట భోంస్లే శాంధర్స్ మిలిటరీ అకాడమీలో చేరాడు. 6 ఏళ్ల ... ఇప్పుడు భోంస్లే వయస్సు 37 ఏళ్లు.

గంటల పంచాంగం

పార్థివ సం॥ ఆశ్వయుజ శు॥ సప్తమి
1945 సం॥ అక్టో 13 శనివారం.
శ॥ ప రా 9-27 మూ ఉ 7-57 శేవర్జ్యం ఉ 7-57 కు.
శు॥ అష్టమి అక్టో 14 ఆదివారం
ఆ॥ అ రా 9-58 పూషా ప 9-17 వర్జ్యం సా 5 35 మొ 7-15 కు.

ఆంధ్రపత్రిక
పార్థివ సం॥ ఆశ్వయుజ శు॥ సప్తమి
శనివారము

"ఇమిగ్రేషన్ బిల్లు"

అమెరికాలో ప్రస్తుతము నివాస మేర్పరచుకొని ఉన్న నాలుగు వేల భారతీయులకూ అమెరికా పౌరసత్వము నొసగుటకూ, ఏటేటా ఒక వందమంది భారతీయులకు అమెరికాకు వలస వచ్చుటకు అనుమతి నొసంగు "ఇండియన్ ఇమిగ్రేషన్ బిల్లు" అనేక అవరోధముల నధిగమించి ఇప్పటికి ప్రజా ప్రతినిధి సభవారి ఆమోదమును పొందినది. ఇందువలన భారతీయులకు సంప్రాప్తము కాగల ప్రయోజనములు, ఆర్థికముగ, రాజకీయముగ, అత్యల్పములు. సాంఘికముగ, అమెరికా యందలి భారతీయుల స్థితి కొంత అభివృద్ధి కాగలదు. ఇతర ప్రాంతములందు ముఖ్యముగ బ్రిటిషు కామన్వెల్తు దేశములందున్న భారతీయుల స్థితినిన్నీ అభివృద్ధి చేయుటకు ఆయా ప్రభుత్వములు ఇక మీదట ప్రయత్నించవలసి యుండును. దక్షిణాఫ్రికా, కెన్యా, సింహళ, బర్మాదేశములందు వలెనే అమెరికాయందును భారతీయులు దేశ అభివృద్ధికి హెచ్చుగ పాటుపడియున్నారు. కాలిఫోర్నియా రాష్ట్రమున దాదాపు రెండు శతాబ్దముల క్రితము భారతదేశమునుంచి వెళ్ళిన సొత్తరాహికుల కుటుంబములు అనేక వేల ఎకరముల సాగుచేసి ఆ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అధికముగ తోడ్పడుచుండెను. అమెరికా వారీనాడు తమ దేశమందలి భారతీయులకు పౌరసత్వ హక్కుల నొసగ నిశ్చయించుట ద్వారా ఈ భారతీయుల యెడ అమెరికా వారికి గల కనీస ధర్మమునె నిర్వర్తించిరి. లోగడ ఇట్టి ప్రయత్నములు విఫలము లైనవి. అప్పటి అధ్యక్షులు రూజ్‌వెల్ట్ బిల్లును సమర్థించినను నిరుపయోగమైనది. తిరిగి పట్టుదలతో ఇమాన్యుయల్ సెల్లర్, క్లేర్ లూస్, అధ్యక్షులు ట్రూమన్ ప్రభృతులు కృషి చేయుటవలన నేటికి ప్రతిపాదనము ప్రజా ప్రతినిధుల సభ ఆమోదమును పొంద కలిగినది. కాని ఈ బిల్లు చర్చలో పాల్గొనిన ప్రతినిధిసభ సభ్యుల ప్రసంగములు, తద్వారా ప్రకటితమైన వారి ఉద్దేశ్యములు ఈ చర్యను కొంతవరకు తగ్గించిన వనక తప్పదు.

భారతదేశము స్వతంత్రమై నప్పుడు తమ సరుకులకు మంచి విక్రయశాల కాగలదనియు, అందువలన భారతీయులను తమ అనుకూలురుగ చేసుకొనుట అవసరమనియు కొందరు సభ్యులు తెలిపిరి. ఆ కారణమున స్టాలిన్ ప్రాబల్యము ప్రమాదకరముగ పెరిగిపోవునన్న భయమనియు, ఈ పెంపును అరికట్టుటకుగాను భారత దేశమును బలపరచవలెనని ఒకరు పేర్కొనిరి.

బిల్లును ఎదిరించినవారున్నూ ఒక సిద్ధాంతమునకు గాని, సూత్రమునకు గాని కట్టుబడియుండలేదు. తీవ్ర ప్రతిఘటనను సాగించిన లియోనార్డ్ అలెన్ బ్రిటిషు ప్రభుత్వము నుద్దేశించి "బ్రిటిషు వారు మాత్రం భారతీయులకు ఏమీ చేయదలచరు. కాని మనలను మాత్రము ఈ బిల్లును ఆమోదించవలసినదని కోరుచున్నారు." అని ఘోషించినారు. మరికొందరు భారతదేశమున అమెరికా వ్యాపారాభివృద్ధిని బ్రిటను నిర్విఘ్నముగ సాగనివ్వదనీ, కనుక ఈ బిల్లును అంగీకరించినను, అమెరికాకు ఏమీ ప్రయోజనము ఉండదని వాదించిరి. ఇట్టి భావనముల చేయుటలో ప్రతిఫలము నపేక్షించుట ప్రశంసింప తగ్గ వైఖరి కాదు. భారతదేశమున కేమో చేయుచున్నామను భావము సరియైనది కాదు.

గతసంవత్సరము చైనీయుల విషయమున ఇదేవిధమగు బిల్లు నిరాక్షేపణీయముగ శాసనసభల ఆమోదమును పొందినది. భారతీయులకు సంబంధించిన బిల్లు కింతటి ప్రతిబంధకము లేర్పడుటకు దేశ పరాధీనతే కారణము. బ్రిటిష్ కామన్వెల్తు రాజ్యములగు దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాలు భారతీయులకు పౌరసత్వము నొసగుటకుగాని, నియమముగ భారతీయుల వలసకుగాని అంగీకరింపని సమయమున అమెరికా ఈ బిల్లు నామోదించుట హర్షింప తగినదే. కాని అమెరికా ప్రజాప్రతినిధులు ఎక్కువ విశాలదృష్టిని ఉన్నత భావములను ప్రదర్శించి యుండవలసినది. సెనేట్ సభవారున్నూ క్రింది సభ ననుసరించి బిల్లును ఆమోదించెదరని ఆశించుచున్నాము.

పాలస్తీనాలో తిరుగుబాటు

(1 వ పేజి తరువాయి)

లన్నియు బహిష్కరించవలెనని సిరియా లోని పత్రికలు వ్రాయుచున్నవి.

బ్రిటిషు సామ్రాజ్య వ్యవహారాలకమిటీ యీ పాలస్తీనా సమస్యను గూర్చి చర్చించును. బ్రిటిషు కాలనీల మాజీ కార్యదర్శి యగు కర్నలు ఒలివరు స్టాన్లీగారు యీ కమిటీకి చెయిర్మనుగా ఉంటారు.

బ్రిటిషు వలసరాజ్యాల కార్యదర్శియగు జార్జి హాలుగారు నేడు కామన్సు సభలో యిలా చెప్పారు:—

పాలస్తీనాకు వలస వచ్చు చున్న యూదులతోటూకు మకాము అను అత్లీత్ వద్ద జరుగుచున్న తిరుగుబాటులను తిరిగి తలయెత్తకుండా చేయుటకై చేయవలసిన బందోబస్తు లన్నియు చేయబడుచున్నవి. ఇంతవరకును 4 గురు పోలీసు భటులను తిరుగుబాటుదార్లు కొట్టడం బంధించడం సామాన్యం జరిగింది. యూదులను అరబ్బులను పట్టుకొని వారివద్ద ఉండే ఆయుధాలను తీసికొనడం సులభంగా వెంటనే జరిగే పనికాదు.

పాలస్తీనాలోని అమెరికను సేనలు రేపు ఉదయము నుండియు పాలస్తీనా నుండి వెడలిపోవును. కెయిరో నగరంలోని అమెరికను సైనిక కార్యాలయము నుండి వచ్చిన ఉత్తరువుల ననుసరించి యిచటి అమెరికను సేనలు వెడలిపోవుచున్నవి. సోమవారం నాటితో అమెరికను సేన లన్నియు ఇచటినుండి పూర్తిగా వెడలి పోవును.

జావా

1 వ పేజి తరువాయి

రేడియో ప్రకటించింది. బటేవియాలో ఒక నిషిద్ధ ప్రదేశంలో పోతున్న ఒక ఇండొనీషియన్ కారుమీద డచ్ సైనికులు తుపాకులు కాల్చగా, ముగ్గురు పౌరులు మరణించారనీ, ముగ్గురు గాయపడ్డారనీ నిన్నటి బటేవియా వార్త ఒకటి తెలియ జేస్తోంది.

మంగళవారంనాడు మిత్రసైనికులు గస్తీ తిరిగి ఆయుధాలుధరించిన 200 మంది పౌరులను ఎరెస్టు చేశారు. అనంతరం, ఒకణ్ణి తప్ప మిగిలిన అందరిని విడిచి పెట్టారు.

ఇండొనీషియన్ జాతీయవాదులు సెరాంబాంగులో మందుగుండు సామానున్న ఒక ప్రదేశాన్ని స్వవశం చేసుకొన్నారనీ, వీరికి 60,000 తుపాకీగుళ్లు చేజిక్కినై అని సెరాంబాంగ్ నుంచి ఒక వార్త వచ్చింది.

పత్రికా రచయితవృత్తి

(1 వ పేజీ తరువాయి)

'5 సంవత్సరాలకు మేము ఢిల్లీ పత్రికా సంపాదకులనందరిని కలసికొంటిమి. ఈ పత్రికా సంపాదకులకు మహాత్మునికుమారుడు శ్రీ దేవదాసుగాంధి అధ్యక్షుడుగా నుండెను. మేము చెప్పదానిని సంతయు వారు సావధానముగా వినిరి. తరువాత దేవదాసుగారు మాట్లాడుచు మా అభిప్రాయములతో నేకీభవించిరి. భారత పత్రికా సంపాదకులు వాంఛించుచున్నది. స్వాతంత్ర్యము, నిరాఘాట వార్తా ప్రచారమునని చెప్పిరి. ప్రజలకు స్వేచ్ఛలేనిది, పత్రికలు స్వేచ్ఛగా నెట్లుండగలవు? భారత స్వాతంత్ర్యం విషయమై అమెరికా పత్రికా సంపాదకుల సంఘాభిప్రాయ మేమి? అనివారడిగిరి. కాని యితర స్థలముల యందువలె యిచ్చట గూడ మేము స్థానిక రాజకీయములలో అభిప్రాయము తెలుప నిరాకరించితిమి.' ఒక్కటి తప్ప తక్కిన ప్రశ్నలన్నీ బుద్ధికుశలతను ప్రకటించెను. ఒక స్థానిక కమ్యూనిస్టు మాత్రము పరిహాసాస్పదమగు ప్రశ్న వేసెను. దేవదాసుగారు అత్యంత సామర్థ్యమును ప్రకటించు ఉపన్యాసము గావించిరి. 'బ్రిటిషువారు మిమ్మురానిచ్చినందుకు నాకు ఆశ్చర్యము కలుగుచున్నది. మిమ్ము రానిచ్చెను గనుకను మిమ్ము కలిసికొనుటకు మాకు ఆహ్వానము గావింపబడెను గనుకను మాట్లాడుట సమంజసమే యని ఊహించుచున్నాను.' అని ఉపన్యాసములో దేవదాసుగారు చెప్పిరి అని అమెరికను పత్రికా సంపాదకులు నివేదికలో చెప్పుచున్నారు. తరువాత దేవదాసుగారి ఉపన్యాసము నివేదికలో ప్రచురింపబడినది.

డా॥ సొకార్నోకు నెహ్రూ పంపిన కేబుల్ చేరలేదు

లక్నో, అక్టోబరు 11: ఇండోనీషియా జాతీయోద్యమ నాయకుడు డా॥ సొకార్నో తనకు పంపిన ఆహ్వానాన్ని స్వీకరిస్తూ, ప్రయాణ సౌకర్యాలు లభ్యమైతే తాను జావా రావటానికి సంసిద్ధంగా ఉన్నానని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, డా॥ సొకార్నోకి ఒక కేబుల్ పంపాడు; కాని ఇండియా జావాలమధ్య తంతివార్తా సౌకర్యాలు యుద్ధానంతరం ఇంకా ఏర్పాటుకానందున ఈ కేబులు పంపకుండా ఆపుచేశారు.

యు. పి. ప్రభుత్వంతో నెహ్రూ ఇంతవరకు జావాకు ప్రయాణ సౌకర్యం విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలేమీ జరపలేదని తెలియవచ్చింది.

కాంగ్రెస్‌కు అఖండవిజయం

కళా వెంకటరావుగారి విశ్వాసం

'వర్కర్లలోనూ, ప్రజల్లోనూ ఉత్సాహం ప్రబలమైంది'

[ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు ఆంధ్రజిల్లాల సంచారంచేసి తమ అనుభవాలను ఈ దిగువ వ్యాసంలో పొందుపరచినారు.]

చెన్నపురి, అక్టోబరు 9: శ్రీ కళా వెంకట్రావుగారు గతవారంలో ఆంధ్రమండలాల్లో పర్యటించినమీదట ఈ విధంగా ప్రకటిస్తున్నారు.

అక్టోబరు 1 వ తేదీన ప॥ గో॥ జిల్లా నిడదవోలునుంచి నా సంచారం ప్రారంభించాను. ఆరోజున జిల్లా ప్రాంతాలనుండి 150 మంది వర్కర్లు వచ్చారు. కాంగ్రెసు సభ్యులను చేర్చటానికి అత్యధికోత్సాహన్ని చూపించారు. సాయంత్రం జరిగిన బహిరంగసభలకు చాలమంది పౌరులువచ్చారు. చెరుకువాడ నరసింహం పంతులుగారు అధ్యక్షత వహించారు. నేను మాట్లాడుతూ, 1939 లో 40 లక్షలమంది కాంగ్రెసుసభ్యులుగా చేరారనీ, ఇంతబలగం ప్రపంచంలో ఏ ఇతర రాజకీయ కక్షకు లేదనగా ఒక కామ్రేడు ఆక్షేపణ చేశాడు. అచ్చుపుస్తకాలద్వారా గూడా దీన్ని ఋజువుచేస్తానని నేను చెప్పాను. కాంగ్రెసు సభ్యత్వ బలానికి పోలుగా ఈ దఫా కమ్యూనిస్టులు ఏ స్వల్పభాగమైనా సభ్యులను చేర్పించ గలిగినట్లయితే వారిని అభినందిస్తానన్నాను. ఇంతలో బొడ్డుపల్లి లక్ష్మీనరసింహంగారు మాట్లాడుతూంటే సభలోఉన్న కొందరు కమ్యూనిస్టులు చెప్పు విసరగా అధ్యక్షుని బల్లపైన పడినది. కమ్యూనిస్టుల అకార్యాల ప్రారంభానికి ఇది ఉదాహరణగా తెలుపుతున్నాను.

తర్వాత చేబ్రోలు మహిళా కాంగ్రెసు శిక్షా శిబిరాన్ని ప్రారంభించాను. స్త్రీలు కాంగ్రెసులో చూపిస్తున్న శ్రద్ధకు ఇదే నిదర్శనం. గుంటూరులో నాయుడు వర్కర్లు చాలా ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమానికి దోహదం చేస్తున్నారు: పురపాలక సంఘం వారిచ్చిన స్వాగత పత్ర సమర్పణానంతరం బహిరంగసభ జరిగింది. 15 వేలమంది పైగా జనం వచ్చారు. కమ్యూనిస్టులు తమ అసలురంగుతో బయిటకువచ్చి కాంగ్రెసుతో వాదానికి సిద్ధపడు

తున్నారు. కాబట్టి వారికి తగిన సమాధానాలు చెప్పాలని చెప్పాను. సభ్యులు కాంగ్రెసు ఆదేశాన్ని చాలా శ్రద్ధగా ఆలించారు.

అనంతరం 3 వ తేదీ రాత్రికి అనంతపురం చేరాను. 4 వ జిల్లాలోని అన్ని మూలల నుంచీ వచ్చిన కాంగ్రెసు వర్కర్లతో కాంగ్రెసు సంఘటనను గూర్చి ముచ్చటించుకున్నాను. సాయంత్రం బహిరంగసభకు 5 వేలమంది వచ్చారు. కాంగ్రెసుకు ఎన్నికల్లో అఖండ విజయాన్ని కలిగించాలన్న సందేశానికి హర్షధ్వానాలతో సమాధానమిచ్చారు. 5 వ తేదీ ఉరవకొండ మీదుగా 6 వ తేదీ నంద్యాలలో వర్కర్ల సమావేశం జరిగింది. ఓటర్ల జాబితాలు, కాంగ్రెసు సభ్యుల చేర్పించే విషయము ఆలోచించాము.

సాయంత్రం బహిరంగసభకు వేలాది ప్రజ వచ్చి కాంగ్రెసు ఆదేశాన్ని శ్రద్ధగా ఆలించారు. ఆంగ్లో 7 తేది కడపచేరాను. సోదర వర్కర్లతో ముచ్చటించాను. 8 వ తేదీ చిత్తూరులో వర్కర్ల సభకు ప్రకాశంగారూ, నేనూ గూడా హాజరయ్యాము. సాయంత్రం బహిరంగసభలో వచ్చే ఎన్ని కల్లో ప్రజల బాధ్యతను వివరించాను. 9 వ తేదీ మద్రాసు చేరుకున్నాను.

ఈ నా సంచారం వల్ల కాంగ్రెసు పని అంటే వర్కర్లకును ప్రజలలోనూ అపూర్వమైన ఉత్సాహం కనిపించింది. ముఖ్యంగా అనంతపురం, కర్నూలు కడప, బళ్లారి, జిల్లాలలో జరిగిన సమావేశాల్లో వర్కర్లు చూపిన ఉత్సాహము అత్యద్భుతమని చెప్పకతప్పదు. ప్రతిచోటా 1940 తర్వాత రెండు ఉద్యమాల్లోనూ పాల్గొన్ని అఖండమైన త్యాగము సహనము చూపిన యువకులు చాలమంది ముందుకువచ్చారు. వారి ఆవేశాన్ని చూస్తే కాంగ్రెసును అచిరకాలంలో సంఘటించి పునరుజ్జీవనం కలిపించటం దుర్ఘటం కాదనిపించింది.

నిజంగా వారి ఉత్సాహావేశాలకు తోడు కార్యభారానికిగూడా వారు ఎంతమాత్రం వెనుదీయరని నాకు వారిముఖాల్లో, వారి మాటల్లో, వారితో కలసిమెలసి తిరగటంలో ద్యోతకమైంది. ప్రజలుగూడా వారు కాంగ్రెసును చూపిన గౌరవాదరాలను బట్టి కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఏ అభ్యర్థి నిలిచినా అతణ్ణి ఓడించటానికి ఎంతమాత్రం వెనుదీయరని తెలుస్తోంది. కాంగ్రెసు అఖండ విజయానికి వారు తోడ్పడతారని నాకు దృఢమైన నమ్మకం కలిగింది. 1939 లో కన్న నాలుగింతలు అధికంగా కాంగ్రెసు సభ్యులను వర్కర్లు చేర్పిస్తారనీ, ప్రజలు స్వచ్ఛందంగా చేరి తమ భక్తి గౌరవాలను కార్యరూపంగా వెల్లడిస్తారనీ నేను నమ్ముతున్నాను. వీరిలో కల్గిన నూతన చైతన్యం, వీరు చూపిన నూతన ఉత్సాహం, వీరు ప్రదర్శించిన గాఢాభిమానం తప్పక కార్యరూపంలో చూపిస్తారు. ప్రచారకులకు తగిన సౌకర్యాలు చేసేవిషయం బెజవాడలో చర్చించి తీర్మానిస్తాము. ఉద్యమంలో పాల్గొన్న యువకుల ప్రవేశంతో కాంగ్రెసు సంఘాలు సజీవమైన సంస్థలుగా పనిచెయ్యగల వనే ధైర్యం నాకు ఉంది.

'మంచి పనిచేశారు'

కాంగ్రెస్‌నుంచి కమ్యూనిస్టుల రాజీనామాపై కృపలానీ వ్యాఖ్య

లక్నో, అక్టోబరు 11: కాంగ్రెసు నుంచి రాజీనామా నివ్వటానికి నిశ్చయించటంలో కమ్యూనిస్టులు మంచి పనిచేశారు. అని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి జె. బి. కృపలానీ ప్రకటించాడు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

గత సెప్టెంబరులో జరిగిన పరీక్షలలో ఈ దిగువ నెంబర్ల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

బి. ఏ. డిగ్రీ పరీక్ష

1-వ భాగం

మూడవ తరగతి: 4 5 7 24 26 27 28 35 40 42 43 53 56 58 61 67 70 72 73 88 103 114 124 127 132 135 139 140 141 142 144 146 150 151 153 155 157 160 161 164-165 166 167 169 173 174 181 182 183 184 186 189 192 194 195 229 242 243 244 246 256 259 260 261 263 264 269 270 272 274 275 280 296 299 302 303 310 316 317 318 322 333 341 342 354 359 361 365 368 370 379 380 381 383 386 387 388.

రెండవ భాగం

రెండవ తరగతి: 370.

మూడవ తరగతి: 2 3 4 11 18 25 29 33 40 41 42 44 46 47 48 49 50 51 52 77 78 80 84 85 86 102 104 114 118 125 127 128 129 130 131 132 134 135 196 198 199 200 202 205 206 208 209 210 211 212 213 214 216 217 219 220 221 222 225 226 227 228 229 243 247 248 255 260 261 284 286 287 288 289 290 302 308 326 328 329 331 332 334 338 340 341 343 344 345 346 356 361 367 369 391 392 393 394 396 397 400 401 402 404 405 406.

మూడవ భాగం

గ్రూపు 1 లెక్కలు
రెండో తరగతి 9 93.
మూడో తరగతి 3 4 5 11 12 15 16 17 90 97 98 99 232 291 333 334.

గ్రూపు (2 ఏ.)
మూడో తరగతి 337.

గ్రూపు (2 బి.)
రెండో తరగతి 106.
మూడవ తరగతి 103 104 105 109 292 343 346 348.

గ్రూపు (3 ఏ.)
రెండో తరగతి 111 112.
మూడో తరగతి 110 113.

గ్రూపు (4)
రెండో తరగతి 115.
మూడో తరగతి 19 20 240 293.

గ్రూపు (5)
మొదటి తరగతి 121.
రెండో తరగతి 33.
మూడో తరగతి 26 30 32 34 119 243 244 246 248 249 251 295 353 354.

29 వ నెంబరుగల విద్యార్థి ఫలితములు తరువాత ప్రకటింపబడును.

గ్రూపు (6)
మూడవ తరగతి 38 124 126 253 358 360.

బి. యస్. సి. డిగ్రీపరీక్ష

మొదటి భాగం

3 4 5 9 14 15 17 18 19 57 58 60 61 62 66 67 69 70 71 72 73 75 76 78 81 100 101 102 104 107 109 113 114 115 116 135 139 140 141 142 143 147 149 151 152 153 154 156 157 159 160 161 మరియు 162.

రెండవ భాగం

ఒకటవ తరగతి 135 మరియు 136.
రెండవ తరగతి 35 మరియు 117.
మూడవ తరగతి 2 29 36 39 46 48 51 86 126 మరియు 131.

రెండోభాగం ఏ లో ఉత్తీర్ణులైనవారు 1 21 23 28 33 53 54 88 99 129 133 మరియు 134.

రెండోభాగం బి లో ఉత్తీర్ణులైనవారు 19 21 22 25 34 45 47 50 85 89 91 93 మరియు 116.

30 31 40 43 రిజిష్టరు నెంబరుగల విద్యార్థుల ఫలితములు ఆపివేయబడినవి.

బి. ఏ. (ఆనర్స్)

మొదటిభాగం ఎవ్వరూ ఉత్తీర్ణులు కాలేదు.

ఇంగ్లీషులో ఉత్తీర్ణులైనవారు. 1 2 6 8 9 10 11.

తర్జుమాలో ఉత్తీర్ణులైనవారు: 3 12 13 15.

వాక్‌స్వాతంత్ర్యనిరోధక ఉత్తర్వుల ఉపసంహారం

చెన్నపురి, అక్టోబరు 12: వాక్‌స్వాతంత్ర్య నిరోధాలను ఉపసంహరించుకుంటూనూ, ఖైదీల పోటలపై నిషేధాన్ని తొలగిస్తూనూ, వెలిగొల్లులుగారు ఎన్. ఎస్. కె. గోపాలన్ ఎ. కె. కుంజురామన్ నాయర్ ఎ. కె. టి. కున్హిరామన్ గార్ల విషయంలో నిషేధాలను ఎత్తివేస్తూ మద్రాసు ప్రభుత్వంవారు ఉత్తర్వుచేశారు.

కాంగ్రెసు సంఘటన

1942 ఆగష్టులో కాంగ్రెసు సర్వసామాన్య మహాసభ ఉపదేశించిన క్విట్ ఇండియా మంత్రం భారతదేశపు దిక్కులు పిక్కటిల్లినట్టు ప్రతిధ్వనించి, నేటి ఆసియా ఖండానికంతా గూడా వ్యాపించి ప్రపంచాన్నంతా దద్దరిల్లచేస్తోంది. 'క్విట్ ఇండియా' మంత్రం పారకుండానే, ఉచ్చారణ మాత్రానే మా బ్రిటిష్ ప్రభుత్వానికి వణుకు కలిగి దేశనాయకుల్ని ఎక్కడివారి నక్కడే బంధించేశారు. దీనికి ప్రజలు ఆగ్రహావేశులై ప్రభుత్వ కార్యాలయాలపైకి దాడి జరిపారు. పోలీసు ఠాణాల ముట్టడించారు. రైలు పట్టాలు పెకేశారు. పోస్టాఫీసుల దహనం చేశారు. ప్రభుత్వపట్టాల ధ్వంసం చేశారు. ప్రభుత్వం వారుగూడా నిర్దాక్షిణ్యంగా మారణయంత్రాల ప్రయోగించి నిరస్త్రమైన ప్రజపై గుండ్లను వర్షించారు. అమాయకుల ప్రాణాలు తీసేశారు. లాఠీల నిరాఘాటంగా విసిరారు. కారాగారాల్లో మగ్గించారు. దినదిన ప్రవృద్ధమానమౌతున్న ప్రజారాజ్యాన్ని, ఖరంగిపర్యంతో చల్లార్చి, తాత్కాలిక జయాన్ని పొందారు. స్వరాజ్యావలం ప్రస్తుతం అంతర్గతమైంది. ఈ సమయంలోనే మన దృష్టిని గూడా అంతర్ముఖం చేసుకోవటం మంచిది. ఈ పోరాటంలో మనకు పూర్ణవిజయం కలగకపోవటానికి హేతువుల కనిపెట్టాలి. ముందువచ్చే పోరాటానికి కట్టుదిట్టమైన యేర్పాట్లు చేసుకోవాలి.

ఇప్పుడు ప్రజాభీష్టాన్ని లోకానికి చాటటానికి ఎన్నికలకు సన్నద్ధమవుతోంది కాంగ్రెసు. తోడ్తో స్వీయసంస్థల సౌష్ఠవమైన పద్ధతులపై నడపటానికి, కాంగ్రెసు సంఘాలను సంఘటించుకో జూస్తోంది. కాంగ్రెసున కిది ప్రమాదకరమైన పరీక్షా సమయం. శాంతిసమయం కదా అని ఆశగల ప్రతివారూ పదవులకోసం, కాంగ్రెసులో ప్రవేశించ యత్నిస్తారు. పోరాటం అంటే రక్తం పొంగనివారికి సైతం, పోరాటమయ్యేసరికి రక్తం కళకళలాడి ఊపు రావచ్చు. పోరాటంవచ్చేసరికి చల్లగా జారిపోయినవారు సైతంమళ్లీ తలలెత్తుతూ మేమూ సిద్ధమేనంటు ముందుకువస్తున్నారు. కాంగ్రెసుకు లమనే కులం కాంగ్రెసుకు లేకపోవచ్చు. అన్యమైన వారెవరో, మాయమనుష్యులెవరో నిర్ధారించటానికి అంతగా వీలు లేకపోవచ్చు కలయూ పైర్యమూ లేనీ, త్యాగమూ సంకల్పబలమూ ఎరుగని వ్యామోహ పరులకు మాత్రం, శాసనసభలను గాని, కాంగ్రెసుసంఘాలనుగాని క్రీడారంగాలు కానివ్వరాదు. పోరాటమయ్యేను లేఎల్లప్పుడూ పాలనాచతురులు కారు. అయి ఒక ప్రమాణముగా స్థాయి చిక్కి కాలు నిలుపుకొని త్యాగమహాన్నలోనుంచి బయట పడ్డవారికే మంత్రిపదవులుగాని కాంగ్రెసు సంఘ అధికారపదవులను గానిమనం కట్టబెట్టాలి. గత మంత్రిపదవులూ, పోరాటానుభవము వల్లా మనమీ సంగతిని గమనించి, వ్యక్తుల బలముపైనే కాంగ్రెసు సంఘ ప్రాణము ఆధారపడినది. కాబట్టి, మనము నియోజించే వ్యక్తులు వాగాడంబరులు గాక, క్రియాశక్తి కలవారు అయి ఉండాలనే మాట విస్మరించరాదు. ప్రస్తుతం మనము జాగ్రత్తపడవలసినదిదే.

నిర్మాణకార్యక్రమమైనా, శాసనసభా కలాపమైనా, పోరాటఘట్టమైనా 24 గంటలూ కాంగ్రెసు కోసమే బ్రతుకుతూ, కాంగ్రెసు సంస్థకోసమే పాటుపడుతూన్న వర్కర్లు మనకు లేరు. నిర్మాణ కార్యక్రమంలోని మగ్నమై పాడుపడే వర్కర్లు మనకు కొద్దిమందే ఉన్నారని గాంధీగారు కించపడుతున్నాడు. నేను నిర్మాణ కార్యక్రమాన్ని గూర్చి చెప్పిన మాటే. రేపు స్వాతంత్ర్య పోరాటానికి వర్తిస్తుంది. ఏ సంస్థకైనా జీవము నాయకత్వమే కాదు. అనుచర బృందము కూడా. అనుచరులను కట్టడి చేసుకొని సరిగా నడిపించుకు వచ్చినప్పుడే నాయకత్వము గూడా కాలానుసారముగా పరిణామాన్ని పొందుతుంది. అట్టి అనుచర బృందాన్ని కాంగ్రెసు సర్వంగా నిలబెట్టుకోలేక పోయింది. 1921 లో ఉద్యమంలో ఉత్సాహోద్వేగాలతో ముందు కురికిన ఉద్రేకపరులు, నేడు ఎందరో భృతిగానకున్నారు. దానికి నిర్మాణకార్యక్రమాచరణ కొంతవరకే ప్రక్రియ. కుటుంబానికి పోషకుడైన వర్కరు జెయిలుకు వెళ్లడం తోనే కుటుంబానికి అంపశోకుంది. బయటకువచ్చేసరికి అతనిఆరోగ్యం చెడుగుంది. ఏ వృత్తి నారంభానికైనా కాంగ్రెసు వర్కర్లు బలంగా ఉండితేనే గానీ ఉద్యమ జీవనంతేంగా లేదు. ఇంతవరకూ కాంగ్రెసు బలమంతా స్వచ్ఛంద అనుచర బృందము పైనే ఆధారపడిన్నదికాని దేనిమీదా ఆధారపడింది. అనవసరంవచ్చినప్పుడు మనమంత్రులు కొందరు వర్కర్లను త్యజీకరించి పంపనల్లు అయినకావు. వర్కర్లవంటి ఏమంటే, ఏ త్యాగానికి వారు బాయలవాలపైస్తూ చూస్తారు! ఏ త్యాగఫలాన్ని మమ్మల్ని

శ్రీ పి. వి. ఆర్. శర్మ

ఇమ్మంటాం అని తీండ్రించిన మంత్రులను నేను చూశాను. ఎన్నికల్లో వీరిసేవను యథేచ్ఛగా వినియోగించుకుంటాము. మనకు పదవులు రాగానే డి గాకపోనీండి. ఈవర్కరు బృందానికి సౌమ్యమైనభృతి కల్పించాలి. అతడు చేసిన త్యాగము అమూల్యము. దానికిమ్మడు ఎవ్వరూ చెల్లించలేరు. అతని సేవను కొనుటకు అతనికి జీవనాధారాన్ని కలిగించాలి.

ఎన్నికలు తరుముకువస్తున్నయి. వర్కరులు సరిగా పనిచెయ్యాలంటే వర్కర్ల నిధి నొకదాన్ని ఏర్పరచాలి. అతడు చెయ్యవలసినదేమో నిర్ధారణగా చెప్పాలి. పైన ఆదరించి, అజ్మాయిషీ చూసేవాడు ఉండాలి. పైవారన్న అతనికి భక్తిగౌరవాలు పుట్టుకరావాలికాని నాయకుడను నేను అనే అహంకారాన్ని అతనిపైకి ప్రదర్శించరాదు. వెనక మన ఉద్యమాల్లోకి అనివార్య కారణాలవల్ల రాలేకపోయినా, ఇప్పుడు సేవాదీక్ష నిజంగా కలిగి, సేవచేస్తానని వచ్చేవారిని, సేవచేస్తానని వచ్చేవారిని విచక్షణచేసి, సక్రమైన వర్కరు బృందాన్ని నిర్మించుకోవాలి. ఇది మూడో జాగ్రత్త.

ఎన్నికల సమయంలోనే అభ్యర్థులు కాని, నాయకులుకాని, వర్కర్లు కాని గ్రామాలవెంట వస్తారనే అపవాదును కాంగ్రెసు వమ్ముచెయ్యాలి. ఎన్నుకోబడ్డ అభ్యర్థి, తన నియోజకవర్గంలో సంతతమూ సంచారంచేస్తూ తన జనుల అవసరాలను ఆలించి పాలించేట్లు చూడాలి.

రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయానికి ఒక సమర్థమైన సెక్రటేరియట్ ఉండాలి. ప్రతి జిల్లాకు సమర్థమైన కార్యాలయం ఉండాలి. తాలూకా కార్యాలయాలూ, ఫిర్కా కార్యాలయాలూ ఉండాలి. గ్రామ గ్రామంలోనూ ఒక్క కాంగ్రెసు సంఘాన్ని నిర్మించాలి. అది నామమాత్రమే కాకుండా, గ్రామస్థులతో లీనమై వారి కష్టసుఖాలను కనుక్కుంటూ ఉండాలి. కాంగ్రెసు సభ్యులను రెండుకోట్లయినా చేర్పించాలి. నిధులు సక్రమంగా వినియోగపడేట్టు చూడాలి. రాష్ట్ర కాంగ్రెసు సంఘంగాని చర్కాసంఘంకాని, హిందీప్రచారసభకాని, కస్తూరిబాసంఘంకాని ఇతర రాష్ట్రాల కన్న సమర్థంగా పనిచేస్తాయనే కితాబును ఆంధ్రదేశం సంపాదించింది. పోరాటం వస్తే ఆంధ్రుల ప్రతాపం ఎంత అసమానమైనదో గత ఉద్యమంలోనే ప్రజలు చూపించారు.

ఇంతవరకూ రైతు ఈ సంఘాలను నిర్మించి, రైతుల్లో చైతన్యాన్ని కల్గించి రైతుల్లో రాజకీయ భావాలను కలిగించిన ప్రథమ గౌరవం మన ఆంధ్రదేశములో రంగా గారికే దక్కింది. వారిలోని రక్షరాహిత్యతను బాపి, రైతు సంఘాలు ఇంకా శక్తివంతంగా పనిచెయ్యటానికి రైతులంతా కాంగ్రెసులో చేరి రైతుశక్తిని కాంగ్రెసుకు అందచెయ్యాలి. కార్మికులంటే మనం అంత శ్రద్ధ చూపలేదు. ఇప్పుడైనా కార్మికులకు కాంగ్రెసు అంటే ఆదరం కలిగే ప్రణాళిక వేసిదాన్ని కార్మిక మనస్సుల నెరిగిన గిరిగారు తయారుచెయ్యాలి ఎన్. వి. ఎస్. ప్రసాదురావుగారి అధ్వర్యాన ఆంధ్రదేశంలో విద్యార్థికాంగ్రెసు ఉత్సాహంగా పనిచేస్తోంది. విద్యార్థి బృందమంతా కాంగ్రెసులోకి చేరి, ఉత్సాహశక్తుల చేకూర్చటానికి కాంగ్రెసులోని విద్యార్థి బృందము ఒక పథకాన్ని నిర్ణయించుకోవాలి. ఎన్నికలొచ్చినా, పోరాటంవచ్చినా, విద్యార్థులే మంట ఆరకుండా చూసేవారు. వారి ఉత్సాహశక్తుల సవ్యమైన మార్గాల నడిపించాలి.

ఆం. రా. కాం. కార్యవర్గం

బెజవాడలో సమావేశమైంది

(ట్రంకు ఫోనుద్వారా)

చెన్నపురి, అక్టోబరు 12: ఆం. రా. కాం. కార్యవర్గమువారు అధ్యక్షులు శ్రీ ప్రకాశంపంతులుగారి అధ్యక్షతను ఇవాళ మధ్యాహ్నం 2-15 గంటలకు ట్రావెలర్సు బంగళాలో సమావేశమైంది. 20 మంది సభ్యులకు 18 గురు హాజరయ్యారు.

డా॥ పట్టాభి సీతారామయ్య, కళా వెంకట్రావు, కడప కోటిరెడ్డి, నీలం సంజీవరెడ్డి, మండెల వెంకట్రామా, గేదెల చంద్రయ్యనాయుడు, పి. ఎల్. ఎస్. రాజు, మల్లిపూడి పళ్లంరాజు, వడ్లపట్ల గంగరాజు, శేరిట రామస్వామి చౌదరి, బెజవాడ గోపాలరెడ్డి, సత్తా వెంకట్రామానాయుడు, జి. వెంకటరెడ్డి, ఎ. చిదంబరరెడ్డి, ఎస్. రామిరెడ్డి, కొమ్మారాఘవయ్య గారలు హాజరయ్యారు.

శ్రీ కాశీశ్వరరావు గారు, ఈనియోజకవర్గానికి నిలపడకుండగా మిత్రులు ఒత్తిడి చేస్తున్నారు. సెంట్రల్ అసెంబ్లీకి దరఖాస్తులు పెట్టిన 31 మంది అభ్యర్థులు బెజవాడ వచ్చారు.

ప్రజాహృదయం కాంగ్రెస్‌కే అంకితమైంది

ఎన్నికల దరికైనా రావద్దని కమ్యూనిస్టులకు హితవు

[శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారు]

"ప్రజాహృదయం కాంగ్రెసుకే అంకితమైంది. వచ్చే ఎన్నికల్లో ఈ సంగతి ఋజువు అవుతుంది. కమ్యూనిస్టు మిత్రులకు నా హితవు ఒకటి వుంది. ఇంకా మించిపోలేదు. కమ్యూనిస్టులు ఎన్నికల దరియేనా రాకుండా దూరంగా ఉండటం మేలు. కాంగ్రెసులోంచి బయటకు కమ్యూనిస్టులు రావాలని జోషీ చేసిన ప్రకటనతో గత మూడేళ్ల దౌష్ట్యాలతో వారి చరిత్రలో ఒక అధ్యాయం పూర్తి అవుతుంది. నా హితవు వినకపోతే ఎన్నికలు అయ్యాక, ఫిబ్రవరి దాపుల రెండవ అధ్యాయం కూడా సమాప్తమౌతుంది."

పనిచేస్తోంది. నేను అనంతపురం వెళ్లేసరికి కళాశాలకు సెలవులైనయి. అయినా ఊళ్లో ఉన్న విద్యార్థులూ, చుట్టుప్రక్కల గ్రామాల విద్యార్థులు అత్యధికఉత్సాహంతో పనిచేసి సభ దిగ్విజయంగా జరగటానికి తోడ్పడ్డారు. అనంతపురం మండలంలో హిందుపూరు విద్యార్థి కాం...

ఎన్నికలలోకి రాకండి

ఎన్నికల్లోకి వస్తే డిపాజిట్లు పోతాయని కమ్యూనిస్టులను హెచ్చరిస్తూవచ్చాను. సాహసించి రాకండి. ఫలితాన్ని అనుభవిస్తారన్నాను: ఈ యువకకమ్యూనిస్టులంతా, దూరదృష్టిలేని నాయకుని వెంట...

బకి తప్పవుంది ... ప్రజా ఉద్యమానికి ముగింగా ఉంది, ద్రోహంచేసి, ప్రజాయుద్ధమని గంతులు వేసిన అధ్యాయం ఒకటి జోషీ ప్రకటనతో ముగిసింది. ఎలెక్షను ఫలితాలు ఫిబ్రవరిప్రాంతాల తెలిశాక రెండో అధ్యాయంగూడా సమాప్తమౌతుంది. ఈసంగీతం సౌదుర్భాగ్యంగూడా చూస్తారు. అయితే ఇప్పటికీ నేను నా కమ్యూనిస్టు సోదరులకు చెప్పే హితవు ఇది. "కాంగ్రెసువారిని జైళ్లల్లో బంధించటానికి మీరుతోడ్పడ్డారు. కాంగ్రెసు మళ్లీ బ్రతికి బయటపడదనుకున్నారు. కాంగ్రెసును చంపటానికి, మీరు చెయ్యవలసిందంతా చేశారు. కాంగ్రెసు నాయకుల నామోచ్చారణతో మూడేళ్లు మీ ఇష్టం వచ్చినట్టు ఆటలాడారు. కాంగ్రెసు సందేశాన్ని ఆలించటంతో ప్రజ మేల్కొన్నది. కాంగ్రెసు నాయకులు బయటకువచ్చారు. మీ ఆటలికసాగవు. అనవసరంగా ఎన్నికలకునిలచి భంగపడకండి. ఇంకా మీకు వ్యవధిఉంది. ఎన్నికలదరిచేరారంభంగా ఉపసంహరించుకోండి."

జాతీయ ముస్లింలు

లీగు-కాంగ్రెసు ఐక్యత అనే కమ్యూనిస్టునినాదం బూటకమనీ ఇది సాధ్యం కాదనీ లీగే ముస్లింలఏకైక ప్రతినిధి సంస్థ కాదనీ నిమ్లాసభనాడే అజాద్ లోకానికంతకూ చాటగలిగాడు. 'రెండు వంతుల...

...కుంటూ మంటున్నారు. బెంగాల్‌లో వచ్చే ఎన్నికలలో జాతీయ ముస్లింలే గెలుస్తారు. ఖాన్ సోదరుల నాయకత్వానికి సరిహద్దు రాష్ట్రాన ఎదురు లేదన్న సంగతి జగద్విదితమే. అప్పుడే ఈ రాష్ట్రాలలో సెంట్రల్ అసెంబ్లీ ఎన్నికల్లో నిల...

4 వ పేజి చూడుడు

'కమ్యూనిస్టుల దుష్ప్రచారము'

పెద్దల కర్తవ్యము

శ్రీ నిడదవోలు వెంకటరావు

ఇక్కడి కమ్యూనిస్టు కర్రవాళ్లు 'కాంగ్రెసు నాయకులకు సమాధానాలు' అనే విషయాన్ని గూర్చి అక్టోబరు 2 వ బహిరంగసభలో ప్రసంగిస్తూ, వారి విధానం ప్రకారం కాంగ్రెసు సంఘ తీర్మానాలను, కాంగ్రెసు నాయకులను విమర్శిస్తూ, కాంగ్రెసు - ముస్లింలీగు విభేదాలవల్లనే దేశంలో మతకలహాలు జరుగుతాయనీ, దానికి కొలదిరోజులక్రింద జరిగిన కొట్లాటలే కారణమనీ ఉదాహరణంగా చూపుతూ ప్రచారం చేయవొదగారు. ఈ విధంగా ప్రసంగిస్తూ యేమీ యెరుగని యమాయకపు ప్రజలలో ఉద్రేకం రగులకొలుపుతూ, ద్వేషాలు, రోషాలు పెంచ ప్రయత్నిస్తూన్నారు. ఇట్టి ఉపన్యాసాలవల్ల హిందు - మహమ్మదీయ సఖ్యత కలుగుటకు బదులుగా కలహాలు పెరిగిపోవునని భయపడుతూన్నాము.

మానిడదవోలు గ్రామంలో మహమ్మదీయ జనసంఖ్యకంటె హిందువులే మిక్కిలి అధికసంఖ్యాకులుగా నున్నప్పటికీ యుభయ సంఘాలలోనూ యెట్టి భేదములుగాని, పొరపులు లేవు. మా గ్రామ పంచాయితీ...

...పసిపుర్రవాళ్లు యొక్కడో జరిగిన, జరుగుతూన్న విషయాలను పుస్తకాలలోను, పత్రికలలోనూ చదివి, ఆకకారవిధానాలను మన గ్రామాల్లో ప్రవేశపెట్టి, అల్లకల్లోలము పుట్టించకుండ పెద్దలు ముందుగా పరిస్థితులు ముదిరిపోకుండ చూచుట ముఖ్యకర్తవ్యము.

రాష్ట్ర అసెంబ్లీ ఎలెక్షను

అభ్యర్థులు విజయరధానికి కేవలం చక్రాలవంటి వారే. రధాన్ని అవ్యాహతంగా నడిపించేభారం యావత్తూ ప్రజలదే

శ్రీ తెన్నేటి విశ్వనాధంగారు

సెంట్రలు అసెంబ్లీ ఎలెక్షను అయిన వెంటనే వేసవిలో రాష్ట్రఅసెంబ్లీ ఎన్నికలు అందుకుంటున్నయి. దానికి గూడా ఇప్పటినుంచీ మంచిబందోబస్తుగా ప్రచారం, పోలింగు ఏర్పాట్లూ చేస్తేనేకాని అప్పుడు కాళ్లు విరగ దొక్కుకోవలసివస్తుంది. వెనకటి ఎలెక్షనుకీ, ఇప్పటి ఎలెక్షనుకీ అంతరంఉంది. దాన్ని జాగ్రత్తగా గమనించి బుద్ధి కుశల...

ట్లుచేసుకోవాలి. ఈ కార్యాలన్నిటికి సహాయాలు జరిగేలాగున ప్రతిపోలింగు ఏజెంటుదగ్గిరా తమ ఏరియాయొక్క మ్యాపున్నూ, అభ్యర్థియొక్క నియోజకవర్గాన పుయావత్తు మ్యాపున్నూ పోలింగు ఏరియాలు, ఏజెంట్లపేర్లతో సహా మార్కు చేయబడ్డవి, దగ్గిర ఉంచుకొనేట్లు ఏర్పాట్లు చేసుకోవాలి. ఎన్నికల సమయం మంచివేసవికాలం అవుతుంది కాబట్టి ప్రతిపోలింగు స్టేషనువద్దకూ వచ్చిన వారికి సహాయం ఉండేలాగ, ఎన్నికల తేదీకి 5,6 రోజులు ముందుగానే విశ్రాంతిస్థలము ఏర్పాటుచెయ్యాలి.

అభ్యర్థులూ - ప్రజలూ

ఎలెక్షను అనేది - ప్రత్యేకం అభ్యర్థియొక్క లాభంకోసంజరిగే వ్యవహారమని...

పోలింగునస్నాహాలు:

రాణించే ఉపాయం:

అంతరం

అమ్మకము

వజ్రములు, మరకతములు, మాణిక్యములు, ముత్యములు మొదలైనవాటితో అమర్చిన ఆభరణములు అనగా సాదగొలుసులు, గాజులు, చెవులపోగులు, చెవుల బూపులు, ముక్కు పిన్నులు, వుంగరములు మొదలైనవి 1945 సం॥ అక్టోబరు 14 తేది ఆదివారము మధ్యాహ్నము 2 గంటలకు మద్రాసు, మౌంటు రోడు, (వెల్లింగ్టన్ టాకీస్ ప్రక్కన) 1/28, జనరల్ పాటర్సు గోడౌనందలి మా వేలము గదులలో వేలము వేయబడును. శనివారం ఉదయం 11 గం॥ నుండి సాయంత్రం 6 గం॥ వరకు నగలను తనిఖీ చేసికొనవచ్చును. వివరములు గల కేటలాగులు పంచిపెట్టబడుచున్నవి.

గ్యాలీ అండ్ కో, గవర్నమెంటు ఆక్షనర్సు.

ప్రకటన

హాల్. తిరుపతిలోవుండు (మదనపల్లె)

మాకం వెంకటసుబ్బయ్య శెట్టి సర్వులకు తెలియచేయడం యేమనగా : నా మూడవ కుమారుడు కృష్ణమూర్తి సుమారు 16 సంవత్సరములు వయస్సుకలవాడు దుర్మార్గుల జతచేరి చెప్పిన మాట వినకుండా చేతికి దొరకిన పైకంతో అపుడపుడు పరారి అవుతూ యింటికి వస్తూవుండి యీ దఫా చేతికి దొరకిన పైకములో పరారి అయినాడు. ఇతనికి యెవరూ అప్పు యివ్వకూడదు. అట్లు యిచ్చి ప్రాంసరి వగైరాలు వ్రాయించుకొన్నప్పటికిన్ని యెంతమాత్రము చెల్లనేరదు. నాస్వయార్జితము ఆస్తి అని 25-8-1944 తేదిన ఆంధ్రపత్రికలో ప్రకటన చేసినాను.

మాకం వెంకటసుబ్బయ్య.

నోటీసు

బళ్లారి జిల్లా జడ్జి కోర్టులో

O. S. No 30 of 1945.

వాది; బండారి కేశవయ్య, తండ్రి యీరయ్య వయస్సు 45, వైశ్య, మర్చంటు, ఆదోని.

ప్రతివాది: బర్గల్‌దిన్నె కట్లా అల్లయ్య, వయస్సు 50. తండ్రి తిప్పయ్య. వైశ్య, మర్చంటు, ఆదోని.

పైన తెలిపిన వాది, తన తండ్రి...

బోర్లో పౌడి

పొగాకు, కూరలు, యితర పంటలు చీడపట్టకుండా చేయును.

కెమికల్సు లిమిటెడ్, నిడదవోలు.



అనుభవంగల ఈ చేతికి అతి ఆదునిక గుణం తెలుసు

కలప + అమృత = ఉక్కు

అమృత

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్.

ప్రకటన

ఆల్వాయి
నగర్ కోయిల్
కొట్టాయం
ఎగ్మోరు (సేట్ కాలనీ, మద్రాసు)

ఎస్. గోపాలయ్యరు, సెక్రటరి.





ఉచితము

నిజమైన చేతిగడియారము

UNITED TRADERS, P.B.190, CAWNPORE

గాంధి జోస్యులు



ఫోటో కెమెరా
రు. 5-12 మాత్రమే

ఏ యిబ్బంది లేకుండ చక్కని ఫోటోలను తీసుకొనేటట్లు యీ కెమెరా ఖచితమైన డిజైనులో తయారు చేయబడినది. దీన్ని వాడటం చాల సులభం. కొద్ది ఖరీదులో యిది నిజముగా ఆశ్చర్యకరమైన కెమెరా. మీకు నచ్చకపోతే ఖరీదు వాపసు చేయబడును. బాక్సు కెమెరా, ఫిలిం, కాగ్దాలు, కెమికల్సు, వాడే విధం అన్నిటితో రు. 5-12 ప్రత్యేకరకము రు. 7-4 ఫోల్డింగు రు. 15/- ప్యాకింగు పోస్టేజి రు. 1/- జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

Imperial Chamber of Science,
A. P. P. B. 61, LAHORE. A (2-29)

ప్రకటన

బస్-ట్రక్కు, కారులు, జంతువులచే లాగబడు బండ్లకు, ట్రెడింగ్ పనులకు పనికివచ్చే పాతటైరులు ఛాడ్స్టాపు మద్రాసులో వెంటనే అమ్మకమునకు సిద్ధముగా వున్నవి. కావలసినవారు వివరములు తెలిసికొనవచ్చును.

LAKSHMI VULCANIZING WORKS,
Woods Road, Roypettah, MADRAS.

ఒరిజినల్
రిజిస్టర్డ్ వీల్ మార్కు వజ్రాలు రిజిస్టర్డ్
ప్రసిద్ధమైన
చెన్సీస్ ORIGINAL WHEEL BRAND CHEMICAL DIAMONDS వజ్రాలు
అన్ని పట్టణాలలోనూ షరాబువ్యాపారులవద్ద దొరకును
చెన్ని రాధాకృష్ణ & కో., పెద్దబజారు, తిరుచునాపల్లి

KARUNA HOSPITAL,
7/8, KRISHNAN KOIL STREET, G. T., MADRAS.

బహుళ సంతానము కలిగియుండి, ఆరోగ్య కారణమున సంతాన నిగ్రహము కోరువారికి, అయోదంపతుల కనుగుణముగానుండునట్లు ఉత్తమమైన నియమ పద్ధతులు తెలుపబడును. మావద్దకు వచ్చి, నియమములను స్వయముగా తెలిసికొనుడు. సంతాన నిగ్రహము గురించిన ఉత్తమ గ్రంథములను చదువుడు. తిరువాన్కూరులో డాక్టర్ కే. వి. మాత్యుగారు యీ విషయమై రచించిన "Practical Book on Birth Control" అను పుస్తకము చదవ తగినది. ఖరీదు రు. 3-8-0 లు. ఈ పుస్తకము మావద్దను, హిగిన్‌బాదమ్సు స్టాల్సులోను దొరుకును. మీ కేవేని సందేహము లున్న మమ్ముల నడిగి సందేహనివృత్తి చేసికొనుడు. లేదా పోస్టుద్వారా సలహా పొందుడు.

ఈ నిజాలు తెలుసుకోడానికి నీకు హక్కు వున్నది



యుద్ధము సమాప్తమైనది. కాని, ఇండియన్ రెడ్‌క్రాస్ అండ్ సెయింట్ జాన్ సంస్థవారి కృషి సాగుచుంది. ఇండియా, బర్మాల అంతటా వేలకొలది సైనికులు అనారోగ్యముతో వున్నారు. కొందరు గాయములనుంచి కోలుకొంటున్నారు. ఈ సైనికులకు సౌకర్యములు చేయుట, మనకు దాన ధర్మము చేయుటకాదు. అది మన విధిని నెరవేర్చుట. ఆ విధిని నెరవేర్చుటకు ఇండియన్ రెడ్‌క్రాస్, సెయింట్ జాన్ సంస్థలు గర్వపడుచున్నారు. కాని, విరాళముల రూపేణా మీ సహాయం అవసరం. 1944లో విర్శాలముల ద్వారా వచ్చిన మొత్తం ధనము రూ 2,82,00,000 లు. ఈ ధనములో నూటికి 3¼ వంతులు మాత్రం ఎంతోమంది ఉద్యోగులు, అనేక శాఖలు గల రెడ్‌క్రాస్ వారి ఖర్చులకై ప్రధానకార్యాలయం వారిచే ఖర్చు చెయ్యబడింది.

ఇది ప్రపంచంలో ఎన్నడూ స్థాపించబడి వుండని మహత్తర అంతర్జాతీయ జీవకారుణ్య సంస్థ. రెడ్‌క్రాస్‌వారు ఆసుపత్రులతో వస్తువులను కొని సైనికులకు అందచేస్తారు. దానికి అంతర్జాతీయంగా హోదా కలదు. ఈ కారణాలచేత, మీరు మన సైనికులకు మీకుండే విధముగానే రెడ్‌క్రాస్‌వారు మీ తరపున ప్రతినిధులు. ప్రపంచ మంతటా గల మన సైనికులవల్ల మీకు ఎంత అభిమానమో, కృతజ్ఞతతో తెల్పడానికి రెడ్‌క్రాస్ సంఘమే తార్కాణం.

ఇది మరెవ్వరూ సాధించలేని ఘనకార్యము. ఇది సహాయపడుచున్న సైనికుల వీరోచిత కృత్యాలు మీ గౌరవమర్యాదలను ఏవిధంగా పొందుచున్నాయో, అదేవిధంగా రెడ్‌క్రాస్ సంఘము మీనుండి సహాయాన్ని పొందుటకు యోగ్యతగలది.

ఇండియన్ రెడ్‌క్రాస్ సంఘం ద్వారా
జబ్బుపడిన, గాయపడిన మన సైనికులకై ధారాళంగా విరాళాలు యివ్వండి

AAA 314 TG

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra PatrikaPress, No. 7,T bambu Chetty Street, G. T. Madras.

రాబోయే ఎన్నికలు - కాంగ్రెసు విధాయకము

నిరంతర కాంగ్రెసుసేవకులనే నిర్ణయించవలెను

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి హెచ్చరిక

శ్రీ వెన్నేటి విశ్వనాథం పంతులుగారు అక్టోబరు 7 ఆంధ్రపత్రికలో చేసిన సూచనలు చక్కగానున్నవి. వానికి తోడుగా దిగువ సూచనలనుగూడ కాంగ్రెసు మరిచి పోకూడదు. ధనవంతుల చందాలు రక్తసిక్తమైనవని అన బనిలేదు కాని వానిని గ్రహించునపుడు ముఖ్యముగ ఎన్నికల సమయములలో కొంత జాగ్రత్త అవసరమని నా అభిప్రాయము. కేవలము నిస్వార్థమైన భక్తిశ్రద్ధతో పెద్దచందాలను ధనవంతులందరు యుద్ధఫండులకుగాని కాంగ్రెసు ఫండులకుగాని ఇస్తారని నేను నమ్మను. కొందరు ఇయ్యవచ్చు. కల్లు వ్యాపారస్థుల యొద్ద కస్తూరిబానిధిని జమీందార్ల యొద్ద ఎన్నికల నిధిని వసూలుచేయుటలో అనేక చిక్కులు ఏర్పడగలవు. నిన్న మొన్నటి వరకు కాంగ్రెసు పైకత్తికట్టి లక్షలు వెచ్చించి ఎన్నికల యుద్ధాన్ని జరిపించి, నేడు జమీందారు పాపలాసభ్యులు కాగానే మనము మురుసుకొనుచుండుట కష్టజీవులైన జనసామాన్యమునకు, నష్టములపాలైన జమీన్ రైతాంగమునకు సంతోషవార్తకాదు. కాంగ్రెసుసౌధాన్ని నిర్మించుటకు జమీందార్ల సహాయసాను భూతులు అనవసరము. ఆ పద్ధతిని తొలగించవలెనని కాంగ్రెసు ఒకప్రక్క ఘోషించుచు శ్రీ ప్రకాశంపంతులవారి చరిత్రాత్మకమైన రిపోర్టు సూచించుచున్నపుడు మరియొకప్రక్క వారి దర్వాజాలకడ చేతులజాచుచుండుట మనకు తగనిపని. మరొకసంగతి "పారపని అంతా నీది కర్రపెత్తనం అంతా నాది" అన్న అభిప్రాయాన్ని ఎన్నికలలో విసర్జించవలెను. వ్యక్తియొక్క ధనముకాదు కాంగ్రెసును గెలిపించేది; ఆమహాసంస్థయొక్క పేరు, అనే నమ్మకానికి మన పెద్దలు అలవాటుపడవలెను. వీనపుల్లను కాంగ్రెసు పక్షమున పెట్టినా గెలుస్తుంది. అనేవాదం గడచిన ఎన్నికల్లో ఎన్నోచోట్ల ఋజువైనది. ఓలి చినపుడల్లా జైళ్లకుపోయి, వచ్చినపిదప పదరాని పాట్లుపడినవారు ఎన్నికల్లో గెలువలేరని, వారి ఖర్చులు వారు పెట్టుకోలేరని, వారికి పలుకుబడి లేదని, ఈ సీటు ఫలానావారులకుగాని కాదని ఇటువంటి కారణములను వినుట, నమ్ముట, పైగా పరిగణించుట మనకు కూడదు.

ఈ ఎన్నికలలో కమ్యూనిస్టులు పోటీ చేయగలరు. వారు పోటీచేయు ప్రదేశములలో మనము నిరంతరము కాంగ్రెసు సేవచేయుచుండు (వారిని "వాలంటీర్ల"నండి, కాంగ్రెసు "ప్రచారకు"లనండి, ప్రజాసేవకులనండి) వారినే నిలుపుట మనకు లాభకరము. మనము ప్రోత్సహిస్తే "పలుకుబడి" గల కాంగ్రెసువారికి జిల్లాబోర్డులు, మునిసిపాలిటీలు, కోఆపరేటివు బ్యాంకులు, సెనేటు సభ్యత్వాలు ఇయ్యవచ్చుగాని కేవలము రాజకీయ సమరరంగములైన శాసనసభలలో సున్నితమైన రాజకీయ భోగులకు యెంతమాత్రము తావులేదు. నిరంతరము కష్టపడి కాంగ్రెసు నావకు తెడ్డువేయువారు కాంగ్రెసు ధనికులలో లేకపోలేదు.

మధ్యరాష్ట్రీయుల రాష్ట్ర కాంగ్రెసు ఇదివరలో 1942 లో "ఏ కారణము చేత జైలుకుపోకుండ వెలుపల ఉండగలిగినావు?" అనే ప్రశ్న చాలమంది రాష్ట్ర సభ్యులకు వేసి జవాబులను కోరినది. ఈ ఒరిపిడిరాతిని మన మూకూడ ఉపయోగించవచ్చు.

ఎన్నికలు వచ్చినపుడే కాంగ్రెసు జండాలు గ్రామాలలో మరల యెగురుచుండునను వదంతికి మనము అవకాశమివ్వకూడదు. నిరంతర దేశసేవకుల దళములను ఇతర దేశములలో వలెనే మనముకూడ నిర్మించవలెను. విశ్వనాథం పట్టం రాజా సంజీవిరెడ్డి, చంద్రమౌళి, పట్టాభిగార్లు పూనుకుంటే సీనికదళ్యా మొత్తాన్ని నెలలో వసూలుచేయగలరు.


ANDHRA PATRIKA

కాంగ్రెసు పునర్నిర్మాణము

చేగిరెడ్డి బాలిరెడ్డి

దేశములో నూతన చైతన్యము వచ్చింది. తెలుగుదేశములో ఏ గ్రామములో అయినా జయిలు నుంచి విడుదలయి వచ్చిన యువకులు విరివిగా కనబడుతున్నారు. కొన్ని గ్రామాలలో జయిళ్లనుంచి వచ్చిన వారు పదిమంది 20 మందిదాకా ఉన్నారు.

ఒక పర్యాయము పోరాటములో పాల్గొనిన యువకులు రెండవ మారు పోరాటములో పాల్గొనడము లేదు. ఒక సారి పోరాటములో పాల్గొని నానాబాధలు అనుభవించి నానాకష్టాలూ పడి జయిళ్ళలో మగ్గివచ్చినవారు ఆ తరువాత ఏమయి పోయినారో తెలియకుండా అయిపోతున్నారు. ఇందుకు ఎన్నో కారణాలు ఉన్నవి. అన్నిటికన్నా ముఖ్యకారణం బీదరికము. వారు జయిళ్లనుంచి వచ్చిన తరువాత ఇంకొక పోరాటానికి తయారు కావడానికి తగిన తర్ఫీతు లేకపోవడము మరొక ముఖ్యకారణము.

ఏ ఇద్దరు ముగ్గురు పెద్దలో తప్ప తక్కినవా రెవరూ గాంధీజీ నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఎక్కడా కనబడరు.

అతి నియమబద్ధులయినవారివల్లనే గాంధీజీ నిర్మాణకార్యక్రమము కొనసాగుచుంది కాని సామాన్య మానవులవల్ల సాధ్యము యేవిషయము కాదు. అందువల్లనే ఏ గొల్లపూడి సీతారామశాస్త్రిగారో ఏ ఎర్నేని సుబ్రహ్మణ్యముగారో యింకా అటువంటివారు ఏ కొంతమందో నిర్మాణ కార్యక్రమాన్ని అవలంబించికొనసాగించగలుగుతున్నారు.

అందువల్ల నిర్మాణ కార్యక్రమము కొనసాగించడానికి కానీ జాతీయపోరాటము జయప్రదముగా ఏ క్షణమైనా సాగించడానికి ముందుగా శిక్షణము ఇవ్వవలెను.

ఇందుకుముందుగా ఏ ఏ జిల్లాలలో ఎవరెవరు జయిళ్లకు జాతీయోద్యమములో పోయివచ్చినారో వారి లెక్కలను తయారు చేయవలెను. వారి ఆర్థిక పరిస్థితు లేమిటో-వారు యావజ్జీవితము జాతీయ మోక్షము కోసము పని చేయగలరో లేదో-వా రెంతవరకు చదువుకొన్నారో-మొదలయిన సమస్త విషయాలను ముందుగా కనుకోవలెను.

ప్రతి జిల్లాలోనూ ఒక రాజకీయ పాఠశాలను ఏర్పాటు చేసి రాజకీయార్థిక విషయాలను యువకులకు బోధించవలెను. ఇంకా అవసరమయిన శిక్షణము అంతా ఈయవలెను. శిక్షణము కోసము వచ్చే యువకులకు అవసరమయితే గౌరవ వేతనములు యివ్వవలెను.

ఇందుకు రాష్ట్రీయ సంఘము వారే పూనుకోవలెను. అఖిలభారతసంఘమువారి పయిన ఆధారపడవలసిన అగత్యములేదు.

ప్రతి జిల్లాలోనూ వాలంటీరు దళాలు ఉండవలెను. ప్రతి ఫిర్కాకున్నూ ఒక వర్కరు అయినా ఉండవలెను. ఆయా ఫిర్కాలలో ఉన్న వర్కర్లను ఎప్పటికప్పుడు చూస్తూ చేస్తున్నపనిని అజమాయిషీ చేస్తూ కొత్తసలహాలు యిస్తూ ఉండడానికి జిల్లాకు ఇద్దరయినా ఉండాలి. వీరి నందరినీ యీ జిల్లా వలంటీరు దళాన్ని అంతా సాగించడానికి చందాలు వసూలు చేయవముక్కన్నా, జిల్లాకొకటికి సాలుకు నూరు రూపాయలుయివ్వగలిగిన దాతలను నూరు మందిని చూసుకొంటే యీవస్తు కార్యక్రమమూ హాయిగా సాగిపోతుంది. ఇది ఏమంతకష్టసాధ్యమయినవిషయముకాదు.

ప్రతి జిల్లాకున్నూ ఒక వారపత్రిక ఉండవలెను. జిల్లాకు సంబంధించిన సమస్త విషయాలనూ ఏనాటికానాడు సుబోధకము అయ్యేట్లుగా ప్రచారము చేయగలిగినదిగా ఉండవలెను. పత్రికలవల్ల ప్రయోజనము వర్ణనాతీతము, కనీసము జిల్లాకు ఒకటయినా ఉండవలెను.

గ్రామాలు స్వయం పోషకములు చేయడానికి ఆయా గ్రామాల పరిస్థితులను తెలుసుకొని ఫిర్కా వర్కర్ల మూలముగా గ్రామాలలో ప్రబోధము కలిగించవలెను. ఈ కార్యక్రమాన్ని అంతా రాష్ట్ర ఉపసంఘమువారే చేయవచ్చును.

ఈ మొదలయిన విషయాలనన్ని రాష్ట్రీయ వర్కింగ్ కమిటీవారున్నూ జనరల్ బాడీవారున్నూ దీర్ఘముగా ఆలోచించి జాతీయోద్యమము నిరంతరాయముగా సాగేటట్లు చేస్తారని విశ్వసిస్తున్నాను.

కాంగ్రెసుకే అంకితమైంది

(3-వ పేజీ తరువాయి)

చేసి చేదరి తీను వెనుక అడుగు వెయ్యటం మొదలు పెట్టింది. ఈ రాష్ట్రం నాటు సందేహమే అక్కరలేదు. సెంట్రలు అసెంబ్లీ పార్టీనాయకుడు సింగు కాంగ్రెసువారిని మండ్లలో తీసుకు ముద్దుపెట్టుకుని చెప్పియుండక పోయినట్లయితే సింధులో లీగు మంత్రివర్గమేనీ వచ్చేది కాదు. అల్లాభక్షు సోదరుడు మంత్రివర్గాన్నే స్థాపించగలిగేవాడు. అస్సాంలో ఒకప్పుడు కాంగ్రెసు ప్రభుత్వమే ఉండి, కొన్నాళ్ళు లీగుకు ఆసరా ఇచ్చింది. ఇప్పుడు అది ఉపసంహరించుకున్నది. వచ్చే ఎన్నికలలో ఇక్కడ జాతీయ ముస్లిములూ, కాంగ్రెసువారే జయాన్ని సాధిస్తారు. లీగు నాటకాన్ని బయటపెట్టటానికి అన్ని రాష్ట్రాలలోనూ ఆజాద్ జాతీయ అభ్యర్థులను నిలబెట్టవలెను. ఆంధ్రదేశ పర్యటనంలో ముస్లిలందరికీ జాతీయ ముస్లిం లగెలిపించవలసిన అవసరాన్ని పాకిస్తాన్ అసత్యాన్ని వివరిస్తూ వచ్చాను. ఆంధ్రదేశంలోని ముస్లింలు అజాద్ అభ్యర్థులనే గెలిపించాలని విన్నవిస్తున్నాను. ఆంధ్రరాష్ట్రంలోని ముస్లింలుగూడా ఇతర రాష్ట్రాలవారి కెంతమాత్రం తీసుదియ్యరనీ జాతీయ ముస్లింలనే గెలిపిస్తారనీ నాకు దృఢవిశ్వాసముంది. అదేవిధంగా హరిజనులంతాకూడా మాయహరిజన సంఘాలైన అంబేద్కర్ సంఘాలవారి మాటలకు మోసపోక కాంగ్రెసు హరిజనులకే ఓటు నివ్వాలని కోరుతున్నాను.

కాంగ్రెసు సంఘటన

ఆంధ్రమండలాలలో కాంగ్రెసు సంఘాల పునరుజ్జీవనం కలిగించటానికి కార్యదర్శి కళా వెంకట్రావు పర్యటనం చేస్తున్నాడు. ఆయన తిర్గిన చోట్లల్లా, ఓటర్లను చేర్పించటానికి కాంగ్రెసు సభ్యులను చేర్పించటానికి సన్నాహాలు, వర్కర్లకు యుక్తమైన సలహాలు ఇస్తున్నాడు. ఆయన ఈసంచార క్రమంలో నంద్యాలలో కాక తాలీయంగానూ, చిత్తూరులో యేర్పాటు ప్రకారంగానూ కలుసుకోవటం తటస్థించింది. చిత్తూరు వర్కర్ల సభలో ఆయన చెప్పిన యేర్పాట్లు విన్న నాకు చాలా ఆశ్చర్యం కలిగించింది. వర్కర్లలో ఆయన ఉత్తేజాన్ని కలిగిస్తున్నాడు. కాంగ్రెసు సంఘాల సంఘటన చాలా దుస్తరమైన కార్యం. మనకు ఉన్న శక్తి సామర్థ్యం. ఆయన చెప్పిన ప్రకారం పర్కర్లు పనిచేయుచుంటూ తెలుసుకుంటే గ్రామాలను నిర్వృత్తిచేసుకుంటూ ఉంటే మని హితవిస్తున్నాను. ఓటు మాకు తరీదు సమయము. ఈపరీక్షను మనము గెల్వాలి. ప్రజలు కాంగ్రెసు అంటే అపారభక్తివిశ్వాసాలు కలిగి ఉన్నారనీ, కాంగ్రెసుకు పరీక్షా సమయం, సమస్త ప్రజకే పరీక్షా సమయమని ప్రజ అంతా గుర్తించారనీ, వచ్చే ఎన్నికలలో కాంగ్రెసుకే ఓటునిచ్చి, స్వరాజ్య సౌధంలో ప్రథమ అంతస్థును ఆక్రమించు కుంటారని నాకు గాఢ విశ్వాసం కలిగింది. సమయం వచ్చినప్పుడు వారే ఈ సంగతిని ఋజువు చేస్తారు.

మదరాసు రేడియో

అక్టోబరు 14 ఆదివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30 సా॥ 6.0 ఏ. ఆర్. శ్యామల. ఉ॥ 9-0 దశరా కవి సమ్మేళనము. మ॥ 1-0 ఏ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి. మ॥ 2-10 పిల్లలకై తెలుగుకో ప్రసారం. మ॥ 3-0 పి. యస్. సుందరం. సా॥ 3-30; సా॥ 7-15 పి. కనకసభాపతి. సా॥ 5-30; రా॥ 8.45 టి. సుబ్బరాయదు (ఫిడేలు) సా॥ 6.40; రా॥ 8.0 సి. యస్. రాజం. రా॥ 10-0 యూరోపియన్ సంగీతం రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-30 తెలుగులో వార్తలు. సా॥ 7-0 తిరువావాడు సుబ్రహ్మణ్యపిళ్లై నాగస్వరం రికార్డులు. సా॥ 7-55 శ్రోతల పరిచయం.

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5.0 రంజీవరం గోవిందపిళ్లై. 6-0 పట్టమంగలం సాంబశివ అయ్యర్ (వీణ) సా॥ 8-45; రా॥ 9 45 టి. భాగ్యలక్ష్మి. రా॥8-0 టి. యన్. స్వామినాథంపిళ్లై (మురళి) రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 12 :

వేరుసెనగ; (531 పౌ॥ బా॥ 1-కి ఎక్కు కోస్తా గిడ్డంగులు) (క్రొత్తరకం మెషిన్‌పప్పు డిబా ఆఫీసువెం) 75-8-0 76-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గండి) 1-కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్సుటాక్సుతో సహా) రు. 165-0-0 వెంకాయనూనె 38 పౌనుగండభ్బా 1-కి కొబ్బరి కాయలు (పిరోమరకం) 1100-కి 130-0-0 150-0-0. రెండోరకం కొరడాచేరి 95-0-0; 105-0-0 : ఆముదము (మిల్ డిలెవరి) ఎక్కు పెంథు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగండి 195-0-0 చక్కెర : కొమ్ము దు 51-11-3. 52-5 9

బంగారు: వెండి : నేటి మధ్యాహ్నం ... వరకు 1-కి (దిల్లరదర) 51-8-0 పెట్టా బంగారు తులం 76 4-0. పీసువెండి తులం 100-కి (రెడీ) 132 8 0 తులం వెండి 1-కి 1-6-0.

నూలుధరలు

మధురమిల్లు:— 20 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్లు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 12-4-6 40 నెం. కామధేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొత్తరి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కొచ్చిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ.) రూ. 32-8-0

ఉంగరములు

టి.సి. నాగలింగప్ప & కో.
280, వాల్‌టాక్సు రోడ్, పి. టి., మద్రాసు.
ఏజంట్లు :- శ్రీ కె. ఎస్. తిమ్మప్పశెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.

ఆరోగ్యము, బలము, ఆనందమునకు

మాత్రమే వాడుడు.
హానుతులకూపనులతో ప్రతిచోట అమ్మబడును.

"SCABIOL"
స్కేబియాల్

తీట, ఉష్ణపుగడ్డలు, మొటిమ, మున్నగు సకల చర్మవ్యాధుల నివారణకు అనమానమయినది. అంతట దొరకును. ఏజంట్లు కావలెను.
తయారుచేయువారు :
THE MADURA COTTAGE INDUSTRIES,
Manufacturers & Representatives
17, Perumal TankSt., MADURA.



ఆతని విజయమునకు ఇప్పుడే సన్నాహము జరుగుచున్నది

అతని తండ్రి అతని విద్యకొరకు గట్టి ఏర్పాట్లు చేయుచున్నాడు

అతడు ఒక చిన్నబాలుడేయైనను విద్య నేర్పుటకు ద్రవ్యము కావలెనను దూరదృష్టి అతని తండ్రికి కలదు. అతని బడిజీతమును తెలివిగా ఇప్పుడు వడ్డికి వేసినాడు. 12 సంవత్సరములలో ఆ పైకమే నూటికి 50 వంతుల వడ్డితో వృద్ధియై అతడు పెరిగి పెద్దవాడైనపుడు యూనివర్సిటి (కళాశాల) విద్యను అభ్యసించుటకు అదిసరిపోవును. ఇందుమూలముగా సంపూర్ణమైనట్టియు ఫలప్రదమైనట్టియు విద్యను కలిగి ధైర్యముతో లోకవ్యవహారములందు ఆయన ప్రవేశించవచ్చును

అతడు తన తండ్రికి ఎంత ఋణపడి యున్నాడు! నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్టులలో తన డబ్బును దాచుకొనుటకు చేసికొనిన నిర్ణయమునకు అతని తండ్రి ఎంతఋణపడియుండును! మీరు మీకుమారునకు ఇంత లాభము కలుగజేయగలరా? అది మీ మీదనే ఆధారపడియున్నది. బుద్ధిశాలులైన తండ్రులజతలో మీరును చేరి, మీ అదనపురాబడిని.



నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లలో దాచుకొనుడు

- ★ ప్రతి రూ. 10లు 12సంవత్సరముల తర్వాత రూ. 15లు అగును.
- ★ నూటికి 4½ వంతుల చొప్పున సాధారణ వడ్డిలభించును. దీని మీద ఇన్‌కమ్ టాక్సులేదు.
- ★ మూడు సంవత్సరములైనతరువాత చేరినవడ్డితో డబ్బును తీసుకొనవచ్చును. (రూ. 5ల సర్టిఫికెట్టుకు 18 నెలలు.)

AAA 124